www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 50 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం సెప్టెంబర్ 25,2026 | పేజీలు:12 | వెల.10/-

### మాజీ DSP భీమ్‌రెడ్డి కేసులో బినామీలపై ఏసీబీ ఫోకస్.. 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు




## రేవంత్‌కు ప్రతిష్ఠాత్మక పురస్కారం

### ‘బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026’ అవార్డు

- రైతు, బీసీ సంక్షేమానికి గుర్తింపు
- నిలంబూర్‌లో రేపు అవార్డు ప్రదానం
- రూ.లక్ష నగదు బహుమతి
- ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేత
- ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ పురస్కారం
- కేరళలో ఘనంగా అవార్డు వేడుక
- రేవంత్ పాలనకు అంతర్రాష్ట్ర గుర్తింపు
- శుక్రవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం



తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అందజేసే ప్రతిష్ఠాత్మక ‘ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026’ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంపికయ్యారు. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు (బీసీలు) , సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల పరిపాలనా వైఖరికి ప్రాధాన్యమిస్తూ ఈ గౌరవ పురస్కారాన్ని ప్రకటిస్తున్నట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ వెల్లడించారు.

#### రైతు, బీసీ సంక్షేమ పాలనకు ప్రాధాన్యత.. జ్యూరీ ప్రశంసలు

ఈ అవార్డు ఎంపిక ప్రక్రియలో ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్ , ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ సభ్యులుగా ఉన్న ఉన్నత స్థాయి జ్యూరీ వ్యవహరించింది. తెలంగాణను ప్రగతిపథంలో నడిపించడంలో సీఎం రేవంత్ రెడ్డి కనబరిచిన దూరదృష్టి, ప్రజాస్వామిక విలువల పట్ల ఆయనకున్న అపారమైన నిబద్ధతను జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న పాలనకు గుర్తింపుగానే ఈ అంతర్రాష్ట్ర పురస్కారం దక్కిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

#### రేపే అవార్డు ప్రదానోత్సవం.. ఏఐసీసీ కీలక నేతల హాజరు

ఆర్యదాన్ ముహమ్మద్ నాల్గవ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత ఘనంగా ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతితో పాటు విశేష ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. ఈ వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై, ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేయనున్నారు.

#### ప్రజానేత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటు

కేరళ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన సీనియర్ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడమే కాకుండా, వివిధ మంత్రివర్గాల్లో నాలుగుసార్లు కీలక శాఖలకు మంత్రిగా సమర్థవంతమైన సేవలు అందించారు. అద్భుతమైన పార్లమెంటేరియన్‌గా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా, నిజాయితీ , లౌకిక విలువలకు మారుపేరుగా కేరళ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఆయన స్మారకార్థం ఈ అవార్డును నెలకొల్పారు. అటువంటి మహనీయుడి పేరిట ఏర్పాటైన ఉత్తమ ప్రజా సేవకుడి పురస్కారానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎంపిక కావడం విశేషం.




## ఖైరతాబాద్‌కు త్వరలో ఉప ఎన్నిక

- దానం నాగేందర్‌పై అనర్హత వేటు
- హైకోర్టు తీర్పునే సమర్థించిన సుప్రీం
- అసెంబ్లీ నుంచి ఈసీకి సమాచారం
- అతిత్వరలో షెడ్యూల్ ప్రకటించే అవకాశం

హైదరాబాద్: ఖైరతాబాద్ నియోజకవర్గ విషయంలో ఉత్కంఠకు తెర పడింది. ఎ౨ రాం౧౧౦వ౨ల వ్యవహారంలో దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయగా.. ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే సర్వోన్నత న్యాయస్థానం కూడా ఇవాళ ఉన్నత న్యాయస్థానం తీర్పునే సమర్థించడంతో ఆయనకు ఎదురు దెబ్బ తగిలినట్లైంది.ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 151ఏ ప్రకారం సాధారణంగా శాసనసభలో ఏర్పడిన ఖాళీని ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక ద్వారా భర్తీ చేయాలి. అయితే మిగిలిన పదవీకాలం ఏడాది కంటే తక్కువగా ఉండటం వంటి చట్టపరమైన మినహాయింపులు ఉన్నాయి. కానీ, తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. దీంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి వీలైనంత త్వరగానే ఉప ఎన్నిక తేదీని ఈసీ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది.

## జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి: రాహుల్ గాంధీ

దిల్లీ: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)విషయంపై ఎన్నికల సంఘంలో విభేదాలున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.







## బ్యాంకు ఖాతాల నిర్వహణకు నాంపల్లి కోర్టు అనుమతి.

- రోజువారీ లావాదేవీలకు ఖాతాలు వాడుకోవచ్చని ఆదేశాలు.
- ఖాతాల్లోని రూ.3 కోట్ల నగదు విడుదలకు నిరాకరణ.
- ఆర్థిక ఇబ్బందులపై రవి తరఫు న్యాయవాది పిటిషన్.
- ఖాతాల వినియోగానికి గ్రీన్ సిగ్నల్.. నగదుపై కొనసాగుతున్న ఫ్రీజ్.

హైదరాబాద్: సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ ‘ఐబొమ్మ’ కేసులో నిర్వాహకుడు రవికి నాంపల్లి కోర్టులో ఒకేసారి సంతోషం,షాక్ తగిలినట్లైంది.

2లో

## యూపీ వ్యాపారవేత్త వినీత్ మనోచా హత్య కేసులో ట్విస్ట్



కాన్పూర్: ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వ్యాపారవేత్త వినీత్ మనోచా (60) హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కిరాయి హంతకుడితో తండ్రిని చంపించినట్లు కుమారుడు సుబ్రత్ మనోచా అంగీకరించాడు. ఈ హత్యతో తన భార్య షాలు మనోచాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపాడు.

## నిరుద్యోగులకు భారీ గుడ్‌న్యూస్

- డిగ్రీ కాలేజీల్లో 544 పోస్టులు
- త్వరలో టీజీపీఎస్సీ నోటిఫికేషన్
- 491 అధ్యాపకులు.. 24 లైబ్రేరియన్లు
- 29 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు







## సుప్రీం తీర్పు రాజ్యాంగ విజయం

- » దానంపై అనర్హత తీర్పు సమర్థన
- » భాజపా న్యాయపోరాటం ఫలితమే
- » ఫిరాయింపులపై ఏలేటి ఫైర్
- » పార్టీ మారిన ఎమ్మెల్యేల రాజీనామాకు డిమాండ్




## కొత్త పెన్షన్లపై గుడ్‌న్యూస్

- దరఖాస్తుల పరిశీలన గడువు పొడిగింపు
- సెప్టెంబర్ 30 వరకు అవకాశం
- జిల్లా కలెక్టర్లకు సెర్ప్ ఆదేశాలు
- అర్హులకు నెలనెలా పెన్షన్

కొత్త ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఇదో గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే కొత్తగా ఫించన్ల కోసం అప్లై చేసిన వారి దరఖాస్తుల పరిశీలన గడువును మరోసారి పెంచుతున్నట్టు సెర్ఫ్ పేర్కొంది. సెప్టెంబర్ 30కి గడువును పొగడిస్తున్నట్టు సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ స్పష్టం చేశారు.




## గుండెపోటుతో ప్రణయ్ హత్య కేసు ఖైదీ మృతి

హైదరాబాద్: ఎనిమిదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలన సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న అబ్దుల్ బారీ గుండెపోటుతో మృతిచెందాడు. గురువారం(సెప్టెంబర్ 24వ తేదీ)చర్లపల్లి జైలులో తీవ్ర అస్వస్థతకు గురైన బారీ మృత్యువాత పడ్డాడు. అస్వస్థతకు గురైన క్రమంలో అతన్ని గాంధీ హాస్పిటల్స్‌కు తరలించగా అప్పటికే గుండె పోటుకు గురై మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నల్గొండలోని ప్యారసాభగ్ కాలనీకి చెందిన అబ్దుల్ బారీ.. ప్రణయ్ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. 2025 మార్చి నెలలో నల్గొండ కోర్టు అతనితో పాటు పలువురికి జీవిత ఖైదు విధించగా, కాంట్రాక్ట్ కిల్లర్ సుభాష్ కుమార్ శర్మకు మరణశిక్ష విధించింది.

## సజ్జనార్‌పై కౌశిక్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

- » నిమజ్జన వేడుకల్లో కేసీఆర్ పాటలపై వివాదం
- » పాటలు పెడితే కేసులు పెడతామని పోలీసుల బెదిరింపులంటూ ఆరోపణ
- » ‘సజ్జనార్.. తెలంగాణ నీ జాగీరా?’ అంటూ ప్రశ్న
- » ‘మేం మళ్లీ అధికారంలోకి వస్తాం’ అంటూ వ్యాఖ్యలు
- » ‘సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తాం’ అంటూ హెచ్చరిక




హైదరాబాద్: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌పై బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వినాయక విగ్రహం నిమజ్జన వేడుకల సందర్భంగా సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. నిమజ్జన వేడుకల్లో యువత మాజీ సీఎం కేసీఆర్ పాటలు పెట్టుకుంటుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. పాటలు పెట్టుకుంటే యువతపై కేసులు పెడతామని పోలీసులు బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సజ్జనార్‌ని ఉద్దేశిస్తూ.. సజ్జనార్ తెలంగాణ నీ జాగీరా?. రెండేళ్లలో రిటైర్ అవుతున్నానని అనుకుంటున్నారేమో.. మేం మళ్లీ అధికారంలోకి వస్తాం. సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తామని’ హెచ్చరించారు

## ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా




- ప్రజల్లో నాకు బలముంది: దానం
- ఉపఎన్నికలో పోటీపై సీఎం స్పష్టత
- మూడుసార్లు గెలిచా.. మళ్లీ గెలుస్తా
- జూబ్లీహిల్స్ ఫలితమే రిపీట్: దానం

హైదరాబాద్: ఎమ్మెల్యే పదవికి అనర్హత అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు. ప్రజాక్షేత్రంలో తనకు బలముందని చెప్పారు. అనర్హత వేటుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆయన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు.

“ఎంపీగా పోటీ చేసినప్పుడే ఊహించా.. అదే జరిగింది. లీగల్‌గా పోరాడటంలో తప్పులేదు. పదో షెడ్యూల్ ప్రకారం రిలీఫ్ దొరుకుతుందని అనుకున్నా. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. నేను ప్రతి ఇంటికి వెళ్లి సేవ చేశా.. నేనేంటో ప్రజలను అడిగితే తెలుస్తుంది.

## హైదరాబాద్ లో టీజీ సేఫ్ స్పెషల్ డ్రైవ్.. లక్కీ సహా 8 రెస్టారెంట్ల లైసెన్స్ లు రద్దు




హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో రెస్టారెంట్లపై TG SAFE స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. 2026 సెప్టెంబర్ 24న మొత్తం 8 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్‌తో 15 రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న లక్కీ రెస్టారెంట్ తో పాటు మరో 7 రెస్టారెంట్ల లైసెన్సులు టీజీ సేఫ్ అధికారులు రద్దు చేశారు.

త్రినెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం సెప్టెంబర్ 25,2026

www.trinetnews.com

# ఐబొమ్మ రవికి ఊరట

మొదటిపేజీ తరువాయి
పోలీసులు సీజ్ చేసిన బ్యాంకు ఖాతాలను రోజువారీ లావాదేవీల కోసం ఉపయోగించుకోవచ్చని న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ ఖాతాల్లో ఉన్న సుమారు రూ.3 కోట్ల నగదును అన్‌ఫ్రీజ్ చేయడానికి మాత్రం కోర్టు నిరాకరించింది.

తన బ్యాంకు ఖాతాలన్నీ సీజ్ కావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని, కుటుంబాన్ని కూడా పోషించలేకపోతున్నానని రవి తరఫు న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫ్రీజ్ చేసిన రూ.3 కోట్ల నగదును కూడా వెంటనే రిలీజ్ చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

**ఖాతాల వాడకానికే గ్రీన్ సిగ్నల్**

పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. రవి తన అవసరాల నిమిత్తం ఆ బ్యాంకు ఖాతాలను సాధారణ లావాదేవీల కోసం ఉపయోగించుకోవడానికి మాత్రం అనుమతినిచ్చింది. అయితే, ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్ల నగదును విడుదల చేయడానికి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనివల్ల ఖాతాలు ఆపరేట్ చేసుకోవడానికి అవకాశం దక్కినప్పటికీ, ఆ భారీ మొత్తానికి సంబంధించి ప్రస్తుతానికి ఊరట లభించలేదన్న స్పష్టత వచ్చింది.

# గుండెపోటుతో ప్రణయ్ హత్య కేసు ఖైదీ మృతి

మొదటిపేజీ తరువాయి
2018 సెప్టెంబర్ 14వ తేదీన ప్రణయ్ కుమార్ హత్యకు గురయ్యాడు. అమృతను ప్రణయ్ పెళ్లి చేసుకున్న క్రమంలో ఆమె తండ్రి మారుతీరావు.. ప్రణయ్‌ను హత్య చేయించినట్లు ఆరోపలున్నాయి.. పోలీస్ చార్జ్‌షీట్‌లో వివరాల ప్రకారం అబ్దుల్ కరీం, అబ్దుల్ బారీ, అస్ఘర్ అలీలు కాంట్రాక్ట్ కిల్లర్ సుభాష్ కుమార్ శర్మ సాయంతో ప్రణయ్‌ను హత్య చేశారు. దీనికి గాను కోటి రూపాయల వరకూ డీల్ కుదిరినట్లు ఆరోపణలున్నాయి. భార్య అమృతతో కలిసి ఆసుపత్రి నుండి బయటకు వస్తున్న ప్రణయ్‌ను శర్మ వెంబడించి కత్తి దాడి చేసి హత్య చేశారు.

**విచారణ జరుగుతుండగానే మారుతీరావు మృతి**

ఈ కేసులో ప్రధాన నిందితుడైన అమృత తండ్రి మారుతీరావు.. 2020 మార్చి 8న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ పరిధిలో ఉన్న ఒక గెస్ట్‌హౌస్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ హత్య కేసుకు సంబంధించి విచారణ జరుగుతున్న సమయంలోనే మారుతీరావు ఆత్మహత్య చేసుకోవడం? కలకలం రేపింది. ఆ సమయంలో మారుతీరావు రాసిన ఒక సూసైడ్ నోట్‌ను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో 2025 తీర్పు వెలువడగా బారీతో సహా ఆరుగురి నిందితులకు జీవితఖైదు పడగా కాంట్రాక్ట్ కిల్లర్ శర్మకు మరణశిక్ష పడింది. ఇదిలా ఉంచితే, గుజరాత్ మాజీ హోం మంత్రి హరేన్ పాండ్యా హత్య కేసులో బారీని గతంలో అరెస్టు చేశారు; అయితే, ఆ కేసులో బారీ నిర్దోషిగా విడుదలయ్యారు

# దానం నాగేందర్‌పై సుప్రీం తీర్పు రాజ్యాంగ విజయం: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడం రాజ్యాంగ విజయమని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలపై కోర్టులు, క్షేత్రస్థాయిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం కంచే చేను మేసిన వైనాన్ని తలపించిందని విమర్శించారు. ఇకనైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికకు వెళ్లాలన్నారు.

# ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా

మొదటిపేజీ తరువాయి
ఉప ఎన్నికలో పోటీపై సీఎం స్పష్టత ఇస్తారు. గతంలో మూడుసార్లు గెలిచాను. ఒక ఉప ఎన్నికలో 1,600 ఓట్లతో ఓడిపోయాను. ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలే ఇక్కడా రిపీట్ అవుతాయి. ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా. కలిసి పనిచేస్తాం.. తప్పకుండా గెలుస్తాం" అని దానం నాగేందర్ అన్నారు.

# జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి
'ఓటు చోరీ' ద్వారా ఎంపీలుగా గెలిచిన వారు చేసిన చట్టాలు చెల్లబోవని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడారు.

మహారాష్ట్ర, హరియాణాలో ఓటు చోరీ జరిగిందని కాంగ్రెస్ లేవనెత్తిన తర్వాతే.. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు.. సీఈసీకు ఎస్ఐఆర్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారని అన్నారు. జ్ఞానేశ్‌కుమార్ అప్రూవర్‌గా మారాలని.. అది దేశ ప్రయోజనాలకు మంచిదని వ్యాఖ్యానించారు. ప్రస్తుత సీఈసీని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా ఎంపిక చేశారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుత గందరగోళానికి ఆయనే కారణమని ఇద్దరు కమిషనర్లు చెబుతున్న నేపథ్యంలో.. ఎంపిక చేసిన వాళ్లే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# యూపీ వ్యాపారవేత్త వినీత్ మనోచా హత్య కేసులో ట్విస్ట్

మొదటిపేజీ తరువాయి


అంతకుముందు సుబ్రత్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో.. భార్యే తన తండ్రిని హత్య చేయించిందని పేర్కొన్నాడు. కిరాయిహంతకుడిని నియమించి చంపించిందని ఆరోపించాడు.ద

'మారిషస్‌ను శుభ్రంగా ఉంచుతున్నారు.. మరి భారత్‌లో ఎందుకీ దుస్థితి?'

అయితే, అతడి ప్రవర్తన, ఇతరులు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితులు షాలు, మాజీ ఉద్యోగి విశాల్ గౌతమ్‌లతోపాటు సుబ్రత్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ క్రమంలో అతడు నేరాన్ని అంగీకరించాడు. తానే విశాల్‌కు డబ్బులిచ్చి హత్య చేయించానని, ఒకవేళ పట్టుబడితే భార్య పేరు చెప్పాలని కోరానని పోలీసులకు చెప్పాడు. పోలీసులు షాలుకు క్లీన్ చిట్ ఇవ్వలేదు. ఈ ఘటనలో ఆమె పాత్రపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఆస్తి కోసమే హత్య చేయించాడా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. విశాల్ సమాచారం ప్రకారం.. వినీత్ మనోచాకు వేరే మహిళతో సంబంధం ఉంది. ఆమెకు పుట్టిన పిల్లలకు ఆస్తిని రాసేస్తాడనే ఉద్దేశంతో.. ముందుగానే తండ్రిని హత్య చేసేందుకు సుబ్రత్ పన్నాగం పన్నినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# కొత్త పెన్షన్లపై గుడ్‌న్యూస్

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో కొత్త చేయూత ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిగ్ అప్‌డేట్. కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన గడువును మరోసారి పెంచుతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇప్పటివరకు ఈ దరఖాస్తుల పరిశీలనకు సెప్టెంబర్ 25 వరకు మాత్రమే ఉండగా.. దాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగిస్తూ సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

ఫీల్డ్ స్థాయి అధికారులు ఎస్ఐఆర్ విధులు, వినాయక నిమజ్జన ఏర్పాట్లు, ఇతర బాధ్యతల్లో బిజీగా ఉండటంతో దరఖాస్తుల పరిశీలనను నిర్ణీత సమయంలో పూర్తి చేయలేకపోయారని.. దీంతో దరఖాస్తు పరిశీలన గడువు పొడిగించాలని అధికారులు కోరారని.. వారి చేసిన విజ్ఞప్తుల మేరకు సెర్ప్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె స్పష్టం చేశారు.

తాజా ఉత్తర్వుల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా చేయూత కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సెర్ప్ ఆదేశాలు జారీ చేసింది. అర్హత కలిగిన ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, అలాగే ఈ ప్రక్రియలో దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది.ఈ ప్రిక్రియ పూర్తైన వెంటనే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రతి నెల యథావిధిగా ఫించన్‌లు అందుతాయని తెలిపారు.

# నిరుద్యోగులకు భారీ గుడ్‌న్యూస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కసరత్తు చేస్తోంది. సహాయ ఆచార్యులు/అధ్యాపకులు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లకు సంబంధించిన మొత్తం 544 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కొత్తగా జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల (జీఓ) ఆధారంగా నియామక విధానంలో కొన్ని మార్పులు చేయనున్నారు. ఇటీవల టీజీపీఎస్సీలో జరిగిన సమావేశంలో ఈ పోస్టుల భర్తీకి సంబంధించి రెండు, మూడు అంశాలపై స్వల్ప మార్పులు సూచించినట్లు సమాచారం. దీనికి సంబంధించిన వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు కమిషన్‌కు పంపించినట్లు ఓ అధికారి తెలిపారు.

**◆ 2013 తర్వాత మళ్లీ భర్తీ**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టులను చివరిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో భర్తీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 491 అధ్యాపకులు, 24 లైబ్రేరియన్లు, 29 ఫిజికల్ డైరెక్టర్ల పోస్టులు కలిపి మొత్తం 544 ఖాళీల భర్తీకి 2022 డిసెంబరులో నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఆ నోటిఫికేషన్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా యూజీసీ మార్గదర్శకాలను పాటించలేదని, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు సంబంధించిన విద్యార్హతల విషయంలో అభ్యంతరాలు రావడంతో నియామక ప్రక్రియ నిలిచిపోయింది. పాత నోటిఫికేషన్‌లో రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉండేది. అయితే ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 12న జీఓ-4 జారీ చేసింది. కొత్త విధానం ప్రకారం అభ్యర్థుల ఎంపికలో అకడమిక్ ప్రతిభకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అకడమిక్ ప్రతిభ -- 50 మార్కులు, రాత పరీక్ష -- 40 మార్కులు, ఇంటర్వ్యూ -- 10 మార్కులు చొప్పున మొత్తం 100 మార్కుల ప్రాతిపదికన ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు సమాచారం. కొత్త జీఓకు అనుగుణంగా నోటిఫికేషన్‌లో నిబంధనలు, అర్హతలకు సంబంధించిన అంశాలను పొందుపరచనున్నారు.

**◆ రాష్ట్రంలో పెరిగిన డిగ్రీ కళాశాలలు**

రాష్ట్రంలో మూడేళ్ల క్రితం 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 150కి పెరిగింది. వీటిలో అధ్యాపకులు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లకు కలిపి మొత్తం 4,098 మంజూరు పోస్టులు ఉన్నాయి. స్తుతం సుమారు 1500 మంది రెగ్యులర్ అధ్యాపకులు, 2000 మంది అతిథి అధ్యాపకులు, సుమారు 400 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నట్లు సమాచారం. దీంతో కళాశాలల్లో బోధనా సిబ్బంది కొరత కొనసాగుతోంది.

**◆ మరో 1000 పోస్టుల భర్తీకి**

**ప్రతిపాదనలు**

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కొత్తగా కనీసం 2,000 పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం 544 ఖాళీల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఉండటంతో తొలుత ఆ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం. మరోవైపు మరో 1000 ఖాళీల భర్తీకి ఆమోదం ఇవ్వాలని కళాశాల విద్యాశాఖ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపితే, వాటి భర్తీకి ప్రత్యేకంగా మరో నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో కొత్త నోటిఫికేషన్‌పై ఆసక్తి నెలకొంది. టీజీపీఎస్సీ అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత పోస్టుల వారీగా విద్యార్హతలు, వయోపరిమితి, పరీక్ష విధానం, దరఖాస్తు తేదీలపై స్పష్టత

# ఖైరతాబాద్‌కు త్వరలో ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి
అక్టోబర్ 6న దేశంలో వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ?స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగిసి..ప్రచారాలు నడుస్తున్నాయి. కాబట్టి ఖైరతాబాద్ ఆ చాన్స్ మిస్సయ్యింది. అయితే ఇప్పటి నుంచి ఏవైనా స్థానాలు ఖాళీ అయితే గనుక ఈసీ అధికారిక షెడ్యూల్ అతిత్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. లేదంటే ఖాళీపై అధికారిక సమాచారం అందిన వెంటనే ఎన్నికల సంఘం తన ప్రక్రియను ప్రారంభించే చాన్స్ ఉంది.

సాధారణంగా ఇలాంటి కేసుల్లో.. సీటు ఖాళీ విషయాన్ని శాసనసభ ఈసీకి తెలియజేయాల్సి ఉంటుంది. అయితే హైకోర్టు తీర్పు తర్వాత దానం సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రక్రియకు బ్రేకులు పడ్డాయి. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో అసెంబ్లీ నుంచి ఈసీకి సమాచారం వెళ్లే అవకాశం ఉంది. నియోజకవర్గ పరిస్థితులు, ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి ఈసీ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను నిర్ణయిస్తుంది.

# హైదరాబాద్ లో టీజీ సేఫ్ స్పెషల్ డ్రైవ్.. లక్కీ సహా 8 రెస్టారెంట్ల లైసెన్స్ లు రద్దు

మొదటిపేజీ తరువాయి
అధికారుల తనిఖీల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిత్యం రద్దీగా ఉండే లక్కీ రెస్టారెంట్ నిర్వహణ చూసి అధికారులు షాకయ్యారు. తనిఖీల్లో బొద్దింకలు, ఎలుకలు, ఈగలు, ఎలుకల మల విసర్జన ఉన్నట్లుగా గుర్తించారు.

ఎక్స్‌పైర్డ్ ఫుడ్, పాడైన కూరగాయలు గుర్తించి అక్కడికక్కడే డిస్పోజ్ చేశారు. ఫుడ్ హ్యాండ్లర్లలో పరిశుభ్రత లోపాలు, వాటర్ రిపోర్ట్స్, హెల్త్ రికార్డులు, పెస్ట్ కంట్రోల్ రికార్డులు లేకపోవడం చూసి అధికారులు ఆందోళనకు గురయ్యారు.

16 ఫుడ్ శాంపిల్స్‌ను కల్తీ అనుమానంతో సేకరించారు అధికారులు. లక్కీ రెస్టారెంట్‌ను FSSAI లైసెన్స్ లేకుండా నిర్వహించడంతో మూసివేతకు ఆదేశాలిచ్చారు. భారీ బొద్దింకల బెడద, అపరిశుభ్ర పరిస్థితులు ఉన్నట్లు గుర్తించారు.

రెస్టారెంట్లకు 5 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేసి, రీ-ఇన్‌స్పెక్షన్ చేయనున్నారు. 8 రెస్టారెంట్ల FSSAI లైసెన్సులు సస్పెండ్ చేసి వెంటనే వ్యాపార కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు. పాక్వాన్ గ్రాండ్‌లో 1,170 కిలోల ఎక్స్‌పైర్డ్ రైస్ బ్యాగులు, 45 కిలోల లేబులింగ్ లోపాలున్న నూడుల్స్ గుర్తించారు.

# ఇద్దరు ఆచార్యులు.. రెండు విభిన్న పుస్తకాలు.. ఒకే వేదిక!

ఒకటి అర్థశాస్త్రం... మరొకటి భాషా, సాహిత్య శాస్త్రం. ఈ విభిన్నమైన శాస్త్రాలకు చెందిన రెండు వేర్వేరు పుస్తకాలు బుధవారం (సెప్టెంబర్ 23) హైదరాబాద్‌లో ఒకే వేదికపై, ఏకకాలంలో ఆవిష్కరణ జరుపుకొన్నాయి. ఆ పుస్తకాలు రాసిన రచయితలిద్దరూ ఆయా శాస్త్రాలలో విశ్వవిద్యాలయ ఆచార్యులు కావడం ఒక విశేషమైతే, నిజ జీవితంలో భార్యాభర్తలు కావడం మరో విశేషం. రెండు పుస్తకాలూ లాభాపేక్ష రహితంగా ప్రముఖ ప్రచురణ సంస్థ 'ఎమెస్కో బుక్స్' ప్రచురించినవే.

ఒకటి - హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్.సి.యు)లో అర్థశాస్త్ర ఆచార్యులుగా పనిచేసి, 'సాక్షి' దినపత్రికలో అనేక వ్యాసాలు రాసిన జంగా మనోహర్ రావు రాసిన 'ప్రపంచీకరణ వీచికలు' పుస్తకం. మరొకటి - తెలుగు విశ్వవిద్యాలయంలో నిఘంటు నిర్మాణ శాఖలో ఆచార్యులుగా పనిచేసిన అయినవోలు ఉషాదేవి 'భాష -- సాహిత్యం (వివేచన... విశ్లేషణ)' వ్యాసాల సంపుటి.సీనియర్ సంపాదకులు, 'సాక్షి' మీడియా గ్రూప్ మాజీ ఎడిటోరియల్ డైరెక్టర్ కె. రామచంద్రమూర్తి 'ప్రపంచీకరణ వీచికలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలీగఢ్ ముస్లిమ్ యూనివర్సిటీలో పీజీ చదివి, ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జె.ఎన్.యు)లో ఔషధ పరిశ్రమపై పీహెచ్‌డీ చేసి, బడ్జెట్ వ్యవహారాల నిపుణుడిగా పత్రికకు వ్యాసాలు రాస్తూ, వివిధ తెలుగు, ఉర్దూ టీవీ ఛానళ్లలో విషయ నిపుణుడిగా చర్చల్లో పాల్గొంటూ వస్తున్న సుదీర్ఘ అనుభవం రచయిత ఆచార్య జంగా మనోహర్‌రావుది. జంగా మనోహర్‌రావు, మరో సీనియర్ సంపాదకులు టంకశాల అశోక్, చరిత్ర శాఖ ఆచార్యులు వకుళాభరణం రామకృష్ణ... ముగ్గురూ దాదాపు ఒకే సమయంలో ఢిల్లీలోని జె.ఎన్.యు.లో పరిశోధన సాగించినవారే! ఆ సంగతులను వక్తలు తమ మాటల్లో ప్రస్తావించారు.ఢిల్లీలో సైతం పత్రికా రచనలో విశేష అనుభవం ఉన్న జర్నలిస్ట్ కె. రామచంద్రమూర్తి మాట్లాడుతూ, జె.ఎన్.యు.కు సంబంధించి అప్పటి తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

# మాజీ DSP భీమ్‌రెడ్డి కేసులో బినామీలపై ఏసీబీ ఫోకస్.. 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు



మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే భీమ్‌రెడ్డికి సంబంధించిన ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు చేసిన అధికారులు.. తాజాగా ఆయనతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న బినామీలపై దృష్టి సారించారు. హైదరాబాద్‌లోని పుప్పాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లో అనుమానిత బినామీలకు సంబంధించిన ఇళ్లపై ఏసీబీ అధికారులు గురువారం ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మొత్తం ఎనిమిది మంది అనుమానిత బినామీలకు సంబంధించిన ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఏసీబీ డీఎస్పీ జి. శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ సోదాలు కొనసాగాయి. సోదాల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, ఇతర ఆర్థిక రికార్డులను అధికారులు పరిశీలించారు. భీమ్‌రెడ్డితో అనుమానితుల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాల కోసం ఆరా తీసినట్లు ఏసీబీ తెలిపింది. స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఇతర ఆధారాలను విశ్లేషించి వాటికి కేసుతో ఉన్న సంబంధాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

తాజా సోదాల్లో కొన్ని చోట్ల నగదు, విదేశీ కరెన్సీ లభించినట్లు సమాచారం. వీటితో పాటు కీలక పత్రాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. భీమ్‌రెడ్డి కేసులో ఏసీబీ గత జూలైలో తెలంగాణ, కర్ణాటకల్లోని 16 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఆయన బంధువులు, స్నేహితులు, అనుమానిత బినామీలు, ఇతర సంబంధిత వ్యక్తులకు చెందిన ప్రాంతాల్లోనూ తనిఖీలు చేపట్టింది. ఆ సమయంలో నగదు, బంగారం, వెండి, బ్యాంకు నిల్వలకు సంబంధించిన వివరాలతో పాటు పలు స్థిరాస్తుల పత్రాలను అధికారులు గుర్తించారు. ఆ సోదాల్లో భీమ్‌రెడ్డి నివాసంలో రూ.3.60 లక్షల నగదు, ఒక అనుమానిత బినామీ ఇంట్లో రూ.40 లక్షల నగదు లభించినట్లు ఏసీబీ వెల్లడించింది.

సుమారు రెండు కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, దాదాపు రూ.19.91 లక్షల బ్యాంకు నిల్వలకు సంబంధించిన వివరాలు కూడా బయటపడ్డాయి. వివిధ ప్రాంతాల్లో విల్లాలు, ఇళ్లు, ఫ్లాట్లు, వాణిజ్య ఆస్తులు, వ్యవసాయ భూములకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించారు. భీమ్‌రెడ్డి కేసులో అసలు ఆస్తుల యాజమాన్యం ఎవరిది? బినామీల పేర్లపై ఉన్న ఆస్తులకు భీమ్‌రెడ్డితో ఏమైనా సంబంధం ఉందా? ఆస్తుల కొనుగోళ్లకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? అనే అంశాలపై ఏసీబీ దర్యాప్తు సాగుతోంది. తాజా సోదాల్లో లభించిన పత్రాలు, నగదు, ఇతర ఆధారాలను విశ్లేషించిన తర్వాత ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే దర్యాప్తు పూర్తయ్యే వరకు బినామీ ఆస్తులకు సంబంధించిన ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించాల్సిన అవసరం లేదు. ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది.

# తూప్రాన్‌లో 'రాష్ట్రకూటుల' శౌర్యం

తూప్రాన్: మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి వందల సంవత్సరాల వైభవోపేతమైన, అరుదైన చరిత్ర ఉందనడానికి బలమైన సాక్ష్యాలు లభించాయి. ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కె.పి.రాజ్ కుమార్ నేతృత్వంలో సాగిన క్షేత్రస్థాయి పరిశోధనల్లో క్రీస్తు శకం 8వ శతాబ్దం, 11వ శతాబ్దాలకు చెందిన అత్యంత అరుదైన వీరగల్లు శిల్పాలు, శాసనాలు వెలుగుచూశాయి. స్థానిక రామాలయం ప్రాంగణంతో పాటు ఓ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో ఈ చారిత్రక సంపదను ఆయన గుర్తించారు.ఈ పరిశోధనల్లో లభించిన శిల్పాలలో క్రీస్తు శకం 8వ శతాబ్దపు రాష్ట్రకూటుల శైలికి చెందిన వీరగల్లు అత్యంత అద్భుతమైనదిగా నిలిచిందన్నారు.

# సార్వత్రిక ఆరోగ్య సంరక్షణలో భారత్ పురోగతి

- యూఎన్‌జీఏ-81 వేదికగా హెపటైటిస్ నిర్మూలన, సికిల్ సెల్ చికిత్సలో చేపట్టిన చర్యల వివరణ
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఏబీ--పీఎంజేఏవై, ఈ--సంజీవని సేవలను ప్రపంచానికి పరిచయం చేసిన భారత్
- 1.8 లక్షలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 90 కోట్లకు పైగా ప్రత్యేక ఆరోగ్య గుర్తింపు సంఖ్యలు, 49.7 కోట్లకు పైగా టెలీ కన్సల్టేషన్లతో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దిశగా భారత్ ముందడుగు: కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24

2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన దిశగా భారత్ సాధించిన పురోగతిని వివరించిన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ

యూఎన్‌జీఏ–81లో 'వన్‌ఎస్‌సీడీ' ప్రారంభానికి ప్రపంచ భాగస్వాములతో చేతులు కలిపిన భారత్

సికిల్ సెల్ వ్యాధిపై సమగ్ర కార్యాచరణ, 2047 నాటికి నిర్మూలన లక్ష్యాన్ని వివరించిన భారత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:

అందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటు ధరల్లో చేరువ చేయాలనే తన నిబద్ధతను భారత్ మరోసారి స్పష్టం చేసింది. ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంతోపాటు ప్రాధాన్య ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు చేపడుతున్న చర్యలను ప్రపంచ దేశాలతో పంచుకుంది. న్యూయార్క్‌లో




జరిగిన 81వ ఐక్యరాజ్యసమితి సాధారణ సభ (యూఎన్‌జీఏ–81) సందర్భంగా నిర్వహించిన రెండు కీలక అంతర్జాతీయ ఆరోగ్య సమావేశాల్లో భారత్ తన అనుభవాలను వివరించింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ, ప్రపంచ ఆరోగ్య మిత్రదేశాల బృందం నిర్వహించిన ఏడో వార్షిక మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ పాల్గొన్నారు. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవల నుంచి ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల వరకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భారత్ చేపడుతున్న చర్యలను ఆమె వివరించారు. వైద్య ఖర్చుల కారణంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా 1.8 లక్షలకు పైగా ఏర్పాటు చేసిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల' ద్వారా విస్తృత స్థాయి వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా పునరుత్పత్తి, మాతా--శిశు ఆరోగ్య సేవలు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ--నిర్వహణ, మానసిక ఆరోగ్యం, వృద్ధుల సంరక్షణ, ఉపశమన చికిత్సలతోపాటు వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, చికిత్స సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు నిరంతరం ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ నిధులతో అమలవుతున్న ఆరోగ్య భరోసా పథకం 'ఆయుష్మాన్ భారత్--ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన' (ఏబీ--పీఎంజేఏవై) ద్వారా సమాజంలోని బలహీన, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక రక్షణను బలోపేతం చేస్తున్నట్లు శ్రీవాస్తవ తెలిపారు. రోగులపై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో 'ఉచిత మందులు, రోగ నిర్ధారణ సేవల కార్యక్రమం', 'ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం' కీలకంగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమాలు అత్యవసర వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.

సమన్వయంతో కూడిన నిరంతర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ప్రాధాన్యాన్ని ఆమె వివరించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా అందించే సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవలతో అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన రోగులను ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించే పటిష్ఠమైన రిఫరల్ వ్యవస్థ కూడా దీనికి తోడ్పడుతోందన్నారు.

వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, చికిత్స సేవలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు అవసరమైన సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందేలా చూడటమే భారత్ అనుసరిస్తున్న సమగ్ర ఆరోగ్య విధానం ప్రధాన లక్ష్యమని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

**దానం పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీం కోర్టు**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:

భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ నుంచి భారత జాతీయ కాంగ్రెస్‌లోకి ఫిరాయించినందుకు, రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద తనను తెలంగాణ శాసనసభ నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం, హైకోర్టు తీర్పు చట్టాన్ని సరిగ్గా వ్యాఖ్యానించడంపై ఆధారపడి ఉందని, ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. ఈ విషయం విచారణకు వచ్చిన వెంటనే, 2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి, 2024 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ బాగ్చి తేలికపాటి ధోరణిలో వ్యాఖ్యానించారు, "మీకు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉండేది, ఎంపీగా షేర్ మార్కెట్ కోసం ప్రయత్నించారు, ఇప్పుడు ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్‌నే పోగొట్టుకున్నారు." పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి, ఒక సభ్యుడు పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్న చర్యను మన్నించడానికి పదవ షెడ్యూల్‌లో ఒక నిబంధన ఉందని సమర్పించారు. "ఘర్ వాపసీ" అని జస్టిస్ బాగ్చి మళ్ళీ తేలికపాటి ధోరణిలో వ్యాఖ్యానించారు. రోహత్గి, పదవ షెడ్యూల్‌లోని పేరా 2(1)(బి)ని ప్రస్తావిస్తూ, సభ్యుని చర్యను పార్టీ మన్నించడానికి ఒక నిబంధన ఉందని సమర్పించారు. అయితే, ఈ నిబంధన విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడానికి సంబంధించిన పేరా 2(1)(బి)కి మాత్రమే వర్తిస్తుందని, పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడానికి సంబంధించిన పేరా 2(1)(ఎ)కి వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. "మీ కేసు 'ఆయా రామ్, గయా రామ్, ఫిర్ ఆయ రామ్" అని జస్టిస్ బాగ్చీ ఉల్లాసంగా ప్రశ్నించారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు నిల్

- ఫిర్యాదులు వెల్లువెత్తినా
- స్పందన కరువు
- 40 వేలకు చేరిన అక్రమ నిర్మాణాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ అధికారుల వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. కొద్దిరోజుల క్రితం గచ్చిబౌలి అంజయ్యనగర్లో ఏడు అంతస్తుల భవనం కుప్పకూలి ఇద్దరు మృతి చెందిన ఘటనతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపు తున్నారు. అనుమతులు ఉల్లంఘించిన భవనాలకు 24 గంటల నోటీసులు ఇచ్చి మరీ కూల్చివేతలు చేప డుతున్నారు. అయితే, అతిపెద్ద కార్పొరేషన్ అయిన జీహెచ్‌ఎంసీ మాత్రం తగినంత యంత్రాంగం, సిబ్బంది ఉన్నప్పటికీ ఎలాంటి ఎన్ఫోర్స్మెంట్




చర్యలు చేపట్టకపోవడంపై నగరవాసుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి'కి వస్తున్న వినతుల్లో సగానికి పైగా అక్రమ నిర్మాణాలపైనే ఉంటున్నాయి. ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారులు స్పందిస్తూ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) వంటి ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నామని సాకులు చెబు తున్నారు. అయితే, తక్కువ మంది సిబ్బంది ఉన్న సీఎంసీ, ఎంఎంసీ అధికారులు ఎన్ని కల విధులు నిర్వహిస్తూనే ప్రతి శనివారం ఫుట్పాత్ ఆక్రమణలు, రోడ్లు, నాలాల కబ్జా లను క్రమం తప్పకుండా తొలగిస్తుండటం గమనార్హం. గతంలో ప్రమాదాలు జరిగిన సందర్భంలో కోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం జీహెచ్‌ఎంసీ పరిధిలో 30 వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తెలపగా, ప్రస్తుతం ఆ సంఖ్య దాదాపు 40 వేలకు చేరినట్లు సమాచారం. ప్రతీ వారం ఫుట్పాత్ ఆక్ర మణల తొలగింపు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, జీహెచ్‌ఎంసీలో కొద్ది నెలలుగా ఆ ప్రక్రియ పూర్తిగా నిలిచిపో యింది. తోటి కార్పొరేషన్లు కఠిన చర్యలతో ముందడుగు వేస్తుంటే, ఫిర్యాదులు కుప్పలు గా వస్తున్నా జీహెచ్‌ఎంసీ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

# ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:

ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని హెల్త్ ఫెసిలిటీస్‌లో ఫైర్ సేఫ్టీ ఆడిట్‌పై అధికారులతో మంత్రి



చర్చించారు. హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలు, లోపాల గుర్తింపు, సరిదిద్దే చర్యలపై చర్చించారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫైర్ సేఫ్టీ ఆడిటింగ్ కూడా రెగ్యులర్‌గా చేపిస్తున్నామని మంత్రికి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటికే నిర్వహించిన ఫైర్ ఆడిట్లలో గుర్తించిన అంశాలు, తీసుకున్న చర్యలపై మంత్రి సమీక్షించారు. ఫైర్ సేఫ్టీ లోపాలు ఉన్న చోట తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫైర్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, హెల్త్, ఎనర్జీ, ఆర్ అండ్ బీ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి చేయాలి

**-సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24 :

దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

గురువారం విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు.

యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడంపై అధికారులను సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రశ్నించారు.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి జీ 9 బొగ్గు అవసరమని అధికారులు

తెలిపారు. సింగరేణి లో జీ 9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ సింగరేణి నుంచి జీ 9 బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని అధికారులు చెప్పుకొచ్చారు.

జీ 9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో ఎలా




యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు ప్రశ్నించారు. పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, దూరంగా ఎందుకు యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మించారని, దానికి బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై పడే అదనపు భారం ఎంత అని సీఎం, డిప్యూటీ సీఎం లు అధికారులని ప్రశ్నించారు. నాడు రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్ పై కాకుండా దూరంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని అధికారులు తెలిపారు. యాదాద్రికి బొగ్గు సరఫరాతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు వివరించారు. సింగరేణి నుంచి జీ 9 బొగ్గు కు ఉన్న అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం లు ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని అధికారులు

తేల్చి చెప్పారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

- తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలి
- చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు ఆదాయ వనరుల పెంపునకు ప్రణాళికలు
- పర్యాటక రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు పెంచాలి
- పర్యాటక ప్రదేశాల అభివృద్ధితో పాటు ఉపాధి, ఆదాయ వనరులు సృష్టించాలి
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం
- పాల్గొన్న పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:

తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

పర్యాటక అభివృద్ధి అంటే పర్యాటక సాంస్కృతిక శాఖ కేవలం పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడం మాత్రమే కాదని, తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం కూడా అందులో భాగమేనని డిప్యూటీ సీఎం

అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుతూ రాష్ట్ర పర్యాటక రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖల ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు.



పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులు, శాఖ పరిధిలోని ఆస్తుల వినియోగం, బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పెట్టుబడులు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక బ్రాండింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా పర్యాటక శాఖకు చెందిన ఆస్తులను సమర్థంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. భవనాలు ఉన్న ఆస్తులు, ఖాళీ స్థలాలు, పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఆస్తులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**టూరిజం ద్వారా తెలంగాణకు గ్లోబల్ గుర్తింపు**

తెలంగాణలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హిల్ టూరిజం తదితర విభాగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేలా విస్తృత స్థాయిలో బ్రాండింగ్, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**చారిత్రక సంపద పరిరక్షణకు ప్రభుత్వ మద్దతు**

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యతలో కీలక భాగమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రామప్ప వంటి చారిత్రక ప్రదేశాల్లో పరిరక్షణ, నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అదే సమయంలో కొత్త పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ బాధ్యతగా చేపట్టాల్సిన పరిరక్షణ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టగల అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సమతుల్యత పాటించాలని అధికారులకు సూచించారు.

**'తెలంగాణ దర్శిని'కి ప్రాధాన్యం**

విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచేందుకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సమావేశంలో చర్చించారు. విద్యార్థులను చారిత్రక ప్రదేశాలు, మ్యూజియంలు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా రాష్ట్ర వారసత్వంపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పర్యాటక రంగంపై చిన్న వయసు నుంచే ఆసక్తి పెంచడంతో పాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు వివరించారు.

**పెట్టుబడులకు అనుకూల వాతావరణం**

పర్యాటక ప్రాజెక్టులకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. లీజు విధానాలు, ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి అవసరమైన చోట అన్ని శాఖల అధికారులతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలవ్యవధిలో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ.. పెట్టుబడులు, ఉపాధి, ఆదాయం పెరిగేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమాజంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి, ఫైనాన్స్ ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ స్నిగ్ధా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ఎన్నికలకు 17 నామినేషన్లు

## 25న నామినేషన్ల పరిశీలన.. 26న ఉపసంహరణకు అవకాశం







**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు గురువారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. గడువు ముగిసే సమయానికి మొత్తం 17 నామినేషన్లు అందినట్లు ఎన్నికల అధికారి డా. ధర్మ నాయక్ తెలిపారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ములుగులోని సంక్షేమ భవన్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.
ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన నిర్వహించి చెల్లుబాటైన నామినేషన్ల జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు. 26న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని తెలిపారు.
పోటీ అనివార్యమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తయిన అనంతరం ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారి ధర్మ నాయక్ తెలిపారు.

# విద్యుత్ కోతలను నిరసిస్తూ భూపాలపల్లి ధర్నాకు బీఆర్ఎస్ నేతలు

## ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు





## ఆధ్వర్యంలో నాయకుల బయలుదేరు

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
విద్యుత్ కోతలను నిరసిస్తూ భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, పార్టీ నాయకులు ఏటూరునాగారం నుంచి బయలుదేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ ధర్నా చేపడుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.
బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నాయకత్వంతో కలిసి నిర్వహించే ఈ మహాధర్నాలో లక్ష్మణ్ బాబు పాల్గొని విద్యుత్ సరఫరా అంశంపై ప్రభుత్వ విధానాలను ప్రశ్నించనున్నట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. విద్యుత్ కోతలతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు హామీ ఇచ్చిన విధంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
కార్యక్రమానికి పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, భూక్య జంపన్న, తాడూరి రఘు, కర్ర రవీందర్, ఎండీ ఖాజా పాషా, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ శ్రీమతి నేరెళ్ల శారద గారికి శుభాకాంక్ష్యాలు తెలిపిన.

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారు. మరియు తెలంగా రాష్ట ఓబీసీ కన్వీనర్ ధనలక్ష్మి గారు.జి రవి ముదిరాజ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షులు




తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ గా నియమితులైన శ్రీమతి నేరెళ్ల శారద గారికి హృదయ పూర్వక అభినందనలు.
ఈ పదవి కలం విజయవంతం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళల గౌరవం భద్రత, సాధికారత మరియు సంక్షేమం కోసం కృషి చేసే శక్తి మీకు లభించలని అఖంక్షిస్తున్నాను. ఈ కీలక బాధ్యత నిర్వహణలలో భాగంగా మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం ఈ లాంటి పుణ్యకార్యం మరొకటి లేదు

## మున్సిపాలిటీచైర్మన్ బాస్వం అప్ప

## 2 వ వార్డ్ కౌన్సిలర్ బచ్చలి నరేష్ మరియు తిరుపతి గౌడ్ (నిత్య కాంట్రాక్షన్స్ ) ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం



హాజరైన మునిసిపల్ చైర్మన్ అగ్గనూరు బాస్వం అప్ప
మున్సిపాలిటీ2వ వార్డ్ లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వారహి యూత్ దగ్గర కౌన్సిలర్ బచ్చలి నరేష్ మరియు తిరుపతి గౌడ్ అన్న వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి షాద్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ బాస్వం అప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండపానికి విచ్చేసిన చైర్మన్ కి వారహి యూత్ సభ్యులుఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత,తన చేతుల మీదుగా భక్తులకు,స్థానికులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మున్సిపాలిటీలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణపతి ని వేడుకున్నారు యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందు ఉడాలని అలాగే సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డ్ ల కౌన్సిలర్స్ మున్సిపల్ కో ఆప్షన్ నంబర్ సయ్యద్ ఖదీర్, కొంద

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి.పద్మారావు గౌడ్ అన్న గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం సందర్శన

## అశోక యువజన సంఘం,టకారా బస్తీ, సికింద్రాబాద్



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని అశోక యువజన సంఘం, టకారా బస్తీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి యూత్ డైనమిక్ లీడర్ శ్రీ కిరణ్ గౌడ్ అన్న గారు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మా చారి గారు, బెన్నీ భాయ్, మర్రిపల్లి రవి, అజ్గర్ అలీ, జియోద్దీన్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఐక్యమత్యంతో జరుపుకోవాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షత వహించారు.






ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సమాజ సేవకు ముందుకు రావాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందుతుందని తెలిపారు.
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్. వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాస దశ నుంచే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా చేరి వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి సేవ చేయడంతో పాటు మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.
అనంతరం కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే కళాశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పి. జ్యోతి, కనీజ్ ఫాతిమా, సంపత్, రమేష్, భాస్కర్, జీవవేణి, శ్రీకాంత్, శేఖర్, భావన, భారతి, టీఎస్‌కేసీ మెంటార్ రమేష్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు

## అశోక యువజన సంఘం, టకారా బస్తీ సికింద్రాబాద్



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని అశోక యువజన సంఘం, టకారా బస్తీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో యూత్ డైనమిక్ లీడర్లు శ్రీ ఎస్. కిషోర్ గౌడ్ అన్న గారు, శ్రీ టి. కిరణ్ గౌడ్ అన్న గారు, శ్రీ టి. రమేష్వర్ గౌడ్ అన్న గారు, శ్రీ టి. త్రినేత్ర గౌడ్ అన్న గారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మా చారి గారు, బెన్నీ భాయ్, మర్రిపల్లి రవి, రాజేష్, అజ్గర్ అలీ, జియావుద్దీన్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# గణపయ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి



## బిఆర్ఎస్ నాయకులు మంద జగన్

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
గణపయ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలాని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. గణేష్ పండుగ వేడుకల్లో భాగంగా అంబర్ నగర్ ఆదిత్య ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్వరయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతికింది మల్లేష్, బలసింహ, బబ్లూ, నరసింహ, శ్రీనివాస్, కృష్ణ, అభినవ్ సింహ, ఓంకార్, రుద్రసింహ, చిన్నూ, కనయ, ఒగ్గు శ్రీధర్, చింతికింది సాయి కిరణ్, గపేట రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారద నెరెళ్లకు జీవన్ జ్యోతి అభినందనలు




**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన శారద నెరెళ్లను టీపీసీసీ ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీ పోలిపాక జీవన్ జ్యోతి అభినందించారు. గురువారం బుద్ధభవన్‌లోని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో శారద నెరెళ్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.
మహిళల సంక్షేమం, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శారద నెరెళ్ల కృషి చేస్తారని జీవన్ జ్యోతి ఆకాంక్షించారు. మహిళా సంక్షేమం కోసం ఆమె అందించే సేవలు ప్రశంసనీయంగా ఉంటాయని పేర్కొంటూ, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే తనయుడు యూత్ డైనమిక్ లీడర్ త్రినేత్ర గౌడ్ అన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24**
సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి తనయుడు, యూత్ డైనమిక్ లీడర్ శ్రీ త్రినేత్ర గౌడ్ అన్న గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ టి. కిరణ్ గౌడ్ అన్న గారు వేములవాడ మహాత్మా చారి గారు, బెన్నీ భాయ్, మర్రిపల్లి రవి, రాజేష్, అజ్గర్ అలీ, జియావుద్దీన్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న త్రినేత్ర గౌడ్ అన్న గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి






శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తవడంతో, ఉమా సఫైర్ హైట్స్‌కు చెందిన ఓ కాలనీ వాసి అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలుపుతూ వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయడాన్ని పురస్కరించుకుని కొందరు కాలనీ నాయకులు, పార్టీ నాయకులు తనపై వేధింపులకు పాల్పడుతున్నారంటూ ప్రసన్న కుమారి ఆవేదన వ్యక్తం చేసినట్లు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.

అలాంటి వారిని మేము తలుచుకుంటే బయట తిరగనియ్యమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హెచ్చరించారు.

ఒక మహిళ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారిని అభినందిస్తే ఆమెను వేధించడం,బెదిరించడం సరైన విధానం కాదని గంగాధర్ రెడ్డి అన్నారు.ఇది చూసిన కొందరు పార్టీ నాయకులమని చెప్పుకునే తమ కార్యకర్తలను గంగాధర్ రెడ్డి చెప్పవద్దు అంటూ భయపెట్టే ప్రయత్నాలు చేస్తూ మరోసారి ఆయన పేరు చెప్తే కాలనీలో తిరగనివ్వమంటూ సదరు మహిళ ను బెదిరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేయాలని సూచించారు.

తాను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే తో కలిసి డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారులు, డ్రైనేజీ, మంచినీరు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.

ఇక్కడ స్థానికుడిగా 20 సంవత్సరాల నుండి అప్పటి ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ బిజెపి నేత రవి కుమార్ యాదవ్ ల నేతృత్వంలో పనిచేస్తూ స్థానికులకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తున్నాము

పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి కొనసాగుతుంది అని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు.

రాజకీయ భేదాలను పక్కనపెట్టి నల్లగండ్ల హుడా కాలనీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు.

ప్రజా సమస్యలు, కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని గంగాధర్ రెడ్డి తెలిపారు.

ప్రజల పక్షాన నిలబడి అవసరమైన చోట సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఒక మహిళను వేధిస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలు, మహిళల గౌరవాన్ని కాపాడేలా వ్యవహరించాలని గంగాధర్ రెడ్డి సూచించారు.

తప్పుడు ప్రచారం చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేసిన చేసినా, చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

ఎవరు కూడా ఆధైర్య పడవద్దని, తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. అభివృద్ధి విషయంలో కానీ,తన కార్యకర్తలు,నాయకుల పట్ల నమ్మకంగా ఉంటూ వారికి అండగా నిలబడతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, నల్లగండ్ల డివిజన్ అధ్యక్షులు కిషన్ గోలి, సీనియర్ నాయకులు లక్ష్మణ్, శేఖర్ , రాకేష్,అనుష్మాన్ మిశ్రా, రంజిత్ పూరి, దొర బాబు, మహేష్, ప్రసన్న కుమారి, ఉదయ లక్ష్మీ, శ్రీ లక్ష్మీ,హేమ నళిని,తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలి

## గీతం ఆతిథ్యఉపన్యాసంలో శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా.





ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయాలని న్యూఢిల్లీలోని సీఐఎస్ఆర్-జాతీయ భౌతిక శాస్త్ర ప్రయోగశాల శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా అన్నారు. శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించుకోవాలని, లక్ష్యాలను పట్టుదలతో సాధించాలని, భారతదేశ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేయగల స్వదేశీ సాంకేతికతల అభివృద్ధికి దోహదపడాలని విద్యార్థులను ప్రోత్సహించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ కోసం కొత్తగా అభివృద్ధి చెందుతున్న నానో/క్వాంటం పదార్థాల రూపకల్పన, ఆవిష్కరణ, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

సెమీకండక్టర్, క్వాంటం సాంకేతికతల కేంద్రం సహకారంతో, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. డాక్టర్ గుప్తా విద్యార్థులకు నానోపదార్థాలు, అభివృద్ధి చెందుతున్న టుడీ (ద్విమితీయ) పదార్థాలు, క్వాంటం పదార్థాలను ప్రాథమికంగా పరిచయం చేస్తూ, వాటి పరిమాణంపై ఆధారపడిన లక్షణాలు, సంభావ్య అనువర్తనాలను వివరించారు. క్వాంటం పదార్థాల పరిశోధన పరిణామ క్రమాన్ని ఆయన వివరిస్తూ, నానో/క్వాంటం సాంకేతికతలలోని పురోగతులు ఆరోగ్య సంరక్షణ, బయోమెడికల్ ఇమేజింగ్, ఫార్మాస్యూటికల్స్, కమ్యూనికేషన్స్, ప్రజాభద్రత, నకిలీ నిరోధక సాంకేతికతలకు ఎలా దోహదపడతాయో వివరించారు. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంతరెడ్డి ముడిమాల, అతిథికి స్వాగతం పలికి, విద్యార్థులకు ఆయనను పరిచయం చేసి, సత్కరించారు. ఈఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ శాంతను సాహా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గీతంలో పరిశ్రమ-ఆధారిత అభ్యాసం

డేటా సైన్స్ ఆచరణాత్మక శిక్షణపై రెండు రోజుల కార్యశాల ప్రారంభం

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం, డేటా సైన్స్ ఆచరణాత్మకంగా వినియోగించడంపై దృష్టి సారించి, విద్యార్థులకు పరిశ్రమ-ఆధారిత అభ్యాస అనుభవాన్ని అందించేందుకు గాను 'డేటా సైన్స్: ఆచరణాత్మక శిక్షణ' పేరిట రెండు రోజుల కార్యశాలకు గురువారం శ్రీకారం చుట్టింది.

డేటా సైన్స్ సాధనాలు, డేటా విశ్లేషణ, ప్రీప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, టాబ్లో ఉపయోగించి డేటా విజువలైజేషన్, వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, పరిశ్రమ అనువర్తనాలపై ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా, విద్యాపరమైన అభ్యాసానికి, పరిశ్రమ పద్ధతులకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేలా ఈ కార్యశాలను రూపొందించారు. హబ్ల్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు, ఏజిస్ సాఫ్ట్ టెక్ యొక్క టెక్ లీడ్, టాబ్లో రాయబారి దేవాంశు తాయల్ ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించి, ఆచరణాత్మక సెషన్లు, పరిశ్రమ-కేంద్రీకృత అంతర్దృష్టుల ద్వారా విద్యార్థులను నిమగ్నం చేశారు. బి.టెక్. మూడవ, నాల్గవ ఏడాది, ఎం.టెక్. విద్యార్థులు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొంటూ, డేటాను అర్థవంతమైన అంతర్దృష్టులుగా, ప్రభావంగా మారుస్తూ, నేర్చుకోవడానికి, అన్వేషించడానికి, విశ్లేషించడానికి, దృశ్యమానం చేయడానికి, ఆవిష్కరించడానికి ఒక అవకాశాన్ని పొందారు.

సీఎస్ఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మహబూబ్ షేక్ బాషా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించారు. కార్యక్రమ నిర్వాహకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్, ప్రధాన శిక్షకుడిని ఆహ్వానించి, విద్యార్థులకు పరిచయం చేశారు. జ్యోతి బంకపల్లి, డాక్టర్ యు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నానాలన్ని తొలగిపోవాలి..

## తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్..



మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బీసీ కాలనీలో చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ న్యూ శాంతినికేతన్ విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి విజయాలను అందించే విఘ్నేశ్వరుడి అనుగ్రహం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ పోటీ ప్రపంచంలో చాలామంది ధనార్ధనే ధ్యేయంగా జీవిస్తున్నారని తద్వారా బంధుత్వాన్ని స్నేహితులను దూరం చేసుకుంటున్నారని ఈ విషయంలో యువత బాగా ఆలోచించాలని,సంపాదనే జీవిత పరమావధి కాదని, డబ్బు కంటే ముఖ్యంగా నా అనే వాళ్ళను సంపాదించుకోవాలన్నారు.అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహాదానమని అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పాఠశాలలో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర చేపట్టి డబ్బు,చప్పుళ్లతో,నృత్యాలతో విద్యార్థులు వినాయక శోభయాత్ర నిర్వహించారు.

# రక్తదాన సేవల్లో మాతంగి రాజేశ్‌ది ప్రత్యేక కృషి

## ఉత్తమ సేవా పురస్కారాలతో అభినందనలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని సఫాయి బస్తీకి చెందిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి మాతంగి రాజేశ్ రక్తదానంతో పాటు రక్తదాతలను సమన్వయం చేస్తూ చేస్తున్న సేవలకు గుర్తింపు లభించింది. అత్యవసర సమయాల్లో అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా దాతలను ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాన శిబిరాల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత్ రక్తదానం సేవ మిషన్ ఫౌండేషన్, గ్రేస్ లైఫ్ ఫౌండేషన్ తదితర సంస్థలు ఉత్తమ సేవా పురస్కారాలతో సత్కరించాయి.

రాజేశ్ సేవలను యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ అధ్యక్షుడు జేబీ బాలు, గౌరవ అధ్యక్షుడు సంగం పుల్లయ్య, మీడియా ఇన్‌చార్జి వీరునాయక్, ఏటీఈసీ జిల్లా అధ్యక్షుడు బాలునాయక్, జిల్లా కార్యదర్శి జుబ్బా తదితరులు అభినందించారు. ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# పింఛన్ల దరఖాస్తుల గడువు మరో ఐదు రోజులు పొడిగించాలి



## సీఎం, మంత్రి సీతక్క కార్యాలయాల్లో వినతిపత్రం అందజేసిన తుడుం శ్రీనివాస్

కీసర మండలంలోని అర్హులైన నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా ఉండేందుకు ఆసరా, దివ్యాంగుల, వితంతు పింఛన్ల ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును మరో ఐదు రోజులపాటు పొడిగించాలని కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యాలయంలో, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కార్యాలయంలో వినతిపత్రాలను అందజేశారు. అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఆసరా, దివ్యాంగుల, వితంతు పింఛన్లు అందిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అయితే పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15వ తేదీని చివరి గడువుగా నిర్ణయించడంతో పలువురు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన అవగాహన లేకపోవడం, ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై పరిజ్ఞానం లేకపోవడం, సాంకేతిక సమస్యలు, అవసరమైన ధ్రువపత్రాల సేకరణలో ఆలస్యం వంటి కారణాలతో కొంతమంది పేదలు అవకాశాన్ని కోల్పోయారని వివరించారు. అర్హులైన ఒక్క పేద కుటుంబం కూడా సంక్షేమ పథకానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో దరఖాస్తుల గడువును మరో ఐదు రోజులపాటు పొడిగించాలని ఆయన కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అర్హులందరికీ మరో అవకాశం కల్పించాలని తుడుం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన...

## చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 2500 మందికి అన్న ప్రసాద వితరణ...

శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద





వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు

# నకిలీ పత్రాలతో ఆస్తుల రిజిస్ట్రేషన్.. ముగ్గురు అరెస్ట్

**రూ.62.13 లక్షల విలువైన లావాదేవీ.. మరో నలుగురు నిందితుల కోసం పోలీసుల గాలింపు**



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆస్తుల మోసం, నకిలీ పత్రాలు, వ్యక్తి మారు వేషం, మోసపూరిత రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కేసులో జవహర్‌నగర్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కృష్ణారెడ్డినగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడలోని ప్లాట్ నంబర్లు 167, 168కు సంబంధించి డి. కిషోర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబర్ 21న క్రైమ్ నంబర్ 1336/2026 నమోదు చేశారు. దీనిలోని సెక్షన్లు 319(2), 338, 318(4), 340(2)తో పాటు 62 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల అధికారిక ప్రకటన ప్రకారం.. ఫిర్యాదుదారుడి కుమార్తె మానసా రావు అమెరికాలో నివసిస్తున్నారు. ఆగస్టు 31న ఆమె భారత్‌లో లేనప్పటికీ, ఆమె స్థానంలో మరో మహిళను హాజరుపరిచి కాప్రా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం నకిలీ లేదా కల్పిత గుర్తింపు పత్రాలను ఉపయోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విధంగా ప్లాట్ నంబర్లు 167, 168ను ఏ–3, ఏ–4లకు అనుకూలంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు అసలు టైటిల్ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సెప్టెంబర్ 23న బీగుడెం అరవింద్ అలియాస్ టిల్లు, దంతూరి భాస్కర్ గౌడ్, ఆకుల సూరిబాబులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మొబైల్ ఫోన్లతో పాటు సంబంధిత ఆస్తులకు సంబంధించిన అసలు రిజిస్ట్రేషన్, టైటిల్ పత్రాలను పంచ్ సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ మొత్తం లావాదేవీలో సుమారు రూ. 62.13 లక్షల విక్రయ విలువ ఉన్నట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు. లావాదేవీలకు సంబంధించిన పూర్తి నగదు మార్గం, ఎలక్ట్రానిక్ ఆధారాలు, గుర్తింపు పత్రాలు, అలాగే ఇతర వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో అరెస్టయిన నిందితుల ప్రమేయంపై ప్రాథమిక ఆధారాలు లభించినట్లు వెల్లడించారు.

మరో నలుగురి కోసం గాలింపు

ఈ కేసులో ఏ–2 సుకుమార్ రెడ్డి, ఏ–5 నజీర్, ఏ–6 అనుపమ అలియాస్ మానసా, ఏ–7 శ్రావణ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి ఆచూకీ కోసం ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏ–6, ఏ–7 చిరునామాలను కూడా పోలీసులు నిర్ధారించే పనిలో ఉన్నారు.

అరెస్టయిన ముగ్గురు నిందితులను సెప్టెంబర్ 23న రాత్రి 8 గంటలకు అరెస్ట్ చేసిన పోలీసులు, సెప్టెంబర్ 24న న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

ఈ కేసును జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సీ.బీ. రవికుమార్ దర్యాప్తు చేస్తున్నారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పర్యవేక్షణలో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో ఘనంగా వినాయకుని నిమజ్జనం





హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో బంజారా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

నవరాత్రి ఉత్సవాల చివరి రోజు బుధవారం వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు.

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం గ్రామంలో వినాయకుని నిమజ్జనం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాలనీవాసులు భారీ సంఖ్యలో నిమజ్జన ర్యాలీలో పాల్గొన్నారు. ఆటపాటలు, భక్తి గీతాలు, డప్పు చప్పుళ్ల నడుమ డీజే తో వినాయకుని ఊరేగింపు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన సింగ్ లాల్, మాజీ కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్,లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక వనిత రవినాథ్, భూక్య మౌనిక మురళి, గుగులోత్ పావని వెంకన్న, సునావత్ జయంతి జవహర్‌లాల్, నూనావత్ మానస రవి, బోడ బాలమణి రాజేందర్, భూక్య సునీత మోహన్ నాయక్, భూక్య చంద్రకళ కిషన్, రజిత కిరణ్, భవాని కిషోర్, భూక్య రాధా రాజు నాయక్, నునావత్ బుజ్జమ్మ లక్ష్మణ్ నాయక్, నునావత్ కుమల రమేష్, గుగులోత్ నీల శ్రీనివాస్, భూక్య సునీత విక్రమ్ సింగ్, భూక్య అరుణ, ఆంగోత్ శారద రవి, వాంకుడోత్ కమల దేవరాజ్, జరుపుల రాధిక బాలు నాయక్, హోలావత్ విమల తేజ నాయక్, గీతా కిరణ్, సునీత, ప్రత్యూష సురేందర్, శీలా శ్రీనివాస్, అనిత బాలాజీ, అనిత సంతోష్, మంకీ కిషన్, విజయ రాజు, రామచందర్, చంటి, భారతి తేజ, హనుమంతు నాయక్, పావని పవన్ కుమార్, బాదావత్ కమల బాలు నాయక్, రజని రవీందర్, రజిత రవీందర్, రూక్సీ యాకూబ్, రాజమ్మ వి.పి. సింగ్, పద్మ రవి, మణి కార్తీక్, ఈరమ్మ , స్వర్ణ వినోద్, విమల జట్మాల్, ప్రమోద్, రాజేశ్వరి విజయ్, అనుష పాప, సుజాత చిన్ని, జాను తిరుపతి, సుగుణ, లక్ష్మీబాయి రాజు నాయక్, రుక్మాబాయి కుటుంబ సభ్యులు, గుగులోత్ తిరుపతి, బానోత్ రాజమ్మ హరిలాల్, వనిత గోవర్ధన్ నాయక్, బుచ్చమ్మ ప్రతాప్, అనుష రవి నాయక్, భద్రమ్మ, చినారి సతీష్, కవిత శ్రీనివాస్, సుమన్ సోని, లావుడియా శారద కళ, భూక్య అరుణ, జరుపుల రాధికా బాలు నాయక్, వసంత, శాంతిబాయి లాలు నాయక్, విజయ, గోదారి, జీవన్, మకాళి, సునీత వీరన్న, అనిల్, చౌక్లే మంజి నాయక్, మోహన్, బద్రి కిషన్, శారద శంకర్, సునీల్, తిరుపతి, వినోద్, బుజ్జి బాబూరావు రాజేందర్, గణేష్ సోగని, రమేష్, మంగా నరసింహ, అరుణ దేవేందర్, శారద రవి నాయక్, భీమా నాయక్, పావని వెంకన్న నాయక్, నవీన్ దంపతులు, దేవు నాయక్ దంపతులు, నీల శ్రీను నాయక్, సునీత వెంకటేష్, మమత, తిరుపతి, మంగిబాయి, కార్తీక్ దంపతులు తదితరులు నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.2.16 లక్షలకు గణేష్ లడ్డూ.. సాయిధరణి కాలనీలో హోరాహోరీ వేలం

**పెద్ద లడ్డూను దక్కించుకున్న వెంబటి ఉమేష్.. రూ.1.44 లక్షలకు చిన్న లడ్డూ సొంతం చేసుకున్న మాదాసు కుమార్**





సాయిధరణి కాలనీ ఫేజ్--1లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, సందడితో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం కార్యక్రమం కాలనీ వాసుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. భక్తులు, యువత, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలంపాటలో హోరాహోరీగా పోటీ పడ్డారు.

వేలంపాటలో గణేష్ పెద్ద లడ్డూకు భారీ డిమాండ్ ఏర్పడగా, వెంబటి ఉమేష్ రూ. 2,16,000లకు దక్కించుకున్నారు. చిన్న లడ్డూకు కూడా పోటీ నెలకొనగా మాదాసు కుమార్ రూ. 1,44,000లకు సొంతం చేసుకున్నారు. మరో చిన్న లడ్డూను శ్రీకాంత్--లిఖిత లక్కీ డ్రా ద్వారా గెలుచుకున్నారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ గూడూరు ఆంజనేయులు హాజరయ్యారు. కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్ పాషా, జనరల్ సెక్రటరీ ములుగురి శ్రీనివాస్ గౌడ్తో పాటు కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విజేతలకు సన్మానం.. చిన్నారులకు ప్రోత్సాహం

ఈ సందర్భంగా గత ఏడాది గణేష్ లడ్డూ వేలంలో విజేతలుగా నిలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఉత్సవాల్లో భాగంగా నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులను మెమెంటోలతో సత్కరించారు. దీంతో చిన్నారులు, వారి తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది.

గణేష్ లడ్డూ వేలం, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, విజేతల సన్మానంతో సాయిధరణి కాలనీ ఫేజ్--1లో ఉత్సవ వాతావరణం నెలకొంది. భక్తుల సందడి మధ్య కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# ఘనంగా జై మాతా యూత్ వినాయక నిమజ్జనం



మేడ్చల్ జిల్లా : రాంపల్లి ప్రాంతంలో జై మాతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉత్సవాల అనంతరం నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తుల జైజైకారాలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో నిమజ్జన ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా యువత భక్తి, ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, యువత సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జై మాతా యూత్ రాంపల్లి అధ్యక్షుడు ఎనుగు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గాండిపల్లి సందీప్, కోశాధికారి బైసు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి దొబ్బల ఆనంద్, సంయుక్త కార్యదర్శి మోటపోతుల సుభాష్ గౌడ్ పాల్గొన్నారు. యూత్ సభ్యులు నవీన్ గౌడ్, జైరాం, అనిల్ రెడ్డి, వంశీ, భాను, సాయి, బంటీ, చిరు, హరికాంత్, మోహన్, ప్రదీప్, ఎన్. శ్రీకాంత్, రాజశేఖర్ (పెంటి), పిరంగి సాయి, ప్రకాశ్, రాజు, రుషి, సాయి రెడ్డి, సంపత్, సంతు, శంకర్, బి. శివ, శ్రీకాంత్ యాదవ్, సురేష్, పవన్, వేణు తదితరులు పాల్గొన్నారు. జై మాతా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావాన్ని చాటుతూ విజయవంతంగా ముగిశాయి.

# సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ మల్లూరు ఆలయ అభివృద్ధి

**ఆలయ విశిష్టత ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్**

**భక్తులకు మెరుగైన వసతులతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24

మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులతో ఎవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మల్లూరు క్షేత్రంలోని దట్టమైన అడవులు, వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి, సహజ జలవనరులతో కూడిన వాతావరణం ఎంతో అరుదైనదని అన్నారు. ప్రకృతి సంపదను కొత్తగా సృష్టించలేమని, ఎంత ఖర్చు చేసినా కొనుగోలు చేయలేమని పేర్కొన్నారు. ఆలయ సహజత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్‌లో పెరిగే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి ప్రదేశాలు, వాహనాల పార్కింగ్, రాకపోకలకు అనువైన మార్గాలు వంటి సౌకర్యాలకు మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మాస్టర్ ప్లాన్

ఆలయ చరిత్ర, పురాణ నేపథ్యం, స్వామివారి విశిష్టతను భక్తులకు తెలియజేసేలా ఆకర్షణీయమైన శిల్పాలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్ర గొప్పతనం ప్రతిబింబించేలా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

ప్రకృతి సంపదను కాపాడుతూనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మల్లూరు క్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు.

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల కోసం వసతి గదులు, కల్యాణ మండపం, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు.

అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు మంత్రి సీతక్క, కలెక్టర్ హేమంత్ సహదేవరావుతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆలయ ఈఓ వీరస్వామి, తహసీల్దార్ రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపయ్య కు

**భక్తిశ్రద్ధలతో పూజలం నిర్వహించి గణపయ్యను ఏడుపాయల వన దుర్గ మాత మంజీరా నదిలో నిమజ్జనం**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24

హత్నూర మండలం కాసాల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపయ్యకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యను దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల చివరి రోజున గణపయ్యకు ప్రత్యేక పూజలు, ఆట పాటలతో కోలాట భజనలతో మంగళహారతి నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గణపయ్య నామస్మరణలు, భక్తి గీతాలతో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గణపయ్య ఆశీస్సులతో కాసాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని యువత, భక్తులు ప్రార్థించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చత్రపతి శివాజీ

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం సెప్టెంబర్ 25,2026
www.trinetnews.com

# 400మీ. రిలేలో రజతం..

## 16 ఏళ్ల తర్వాత 10వేల మీ. రేసులో కాంస్యం




అథ్లెటిక్స్‌లో భారత్ క్రీడాకారులు పతకాలు సాధించడం మొదలుపెట్టారు. తాజాగా 4ఀ400 రిలేలో భారత్‌కు రజతం దక్కింది. అలాగే 10 వేల మీటర్ల పరుగు పందెంలో కాంస్యం వరించింది. దీంతో భారత్ పతకాల సంఖ్య 17కి చేరుకుంది. ఇందులో ఒక స్వర్ణం, ఏడు రజతాలు, తొమ్మిది కాంస్యాలు ఉన్నాయి.

**కాస్తలో స్వర్ణం మిస్..**

400 మీటర్ల మిక్స్‌డ్ రిలే విభాగంలో భారత్‌కు రజతం వరించింది. మను, పూవమ్మ, విశాల్, విద్యతో కూడిన భారత జట్టు 3:14.46 నిమిషాల్లో రేసును పూర్తి చేసింది.

అంతకుముందు బహ్రెయిన్ జట్టు 3:12.87 నిమిషాల్లో దూసుకెళ్లి అగ్రస్థానంతో స్వర్ణం గెలుచుకుంది. కేవలం 8 మిల్లీ సెకన్ల తేడాతో వెనుకబడిన వియత్నాం జట్టు కాంస్యంతో సరిపెట్టుకుంది.

**2010లో వచ్చింది.. మళ్లీ ఇప్పుడు**

10వేల మీటర్ల రేసింగ్‌లో భారత్‌కు కాంస్యం వచ్చింది. అథ్లెట్ సీమా రేసును 32:50.05 నిమిషాల్లో పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచింది. దీంతో 16 ఏళ్ల తర్వాత భారత్‌కు పతకం రావడం గమనార్హం. చివరిసారిగా 2010లో భారత అథ్లెట్లు స్వర్ణం, రజతం గెలిచారు. ఇప్పుడు సీమా కాంస్యంతో మెరిసింది. బహ్రెయిన్‌కు చెందిన విన్‌ఫ్రెడ్ యవీ స్వర్ణం, జపాన్‌కు చెందిన నొజోమీ తనకా రజతాన్ని కైవసం చేసుకున్నారు. సీమ స్వర్ణ పతక విజేత కంటే 10.87 సెకన్లు మాత్రమే వెనకబడింది.

సీమాకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. “ఆసియా క్రీడల్లో 10వేల మీటర్ల పరుగు పందెంలో కాంస్యం నెగ్గిన సీమాను చూసి భారత్ గర్విస్తోంది. నిబద్ధతతో కూడిన ఆమె పోరాటం నిజంగా అద్భుతం. చాలా ఏళ్ల తర్వాత భారత్‌కు పతకం వచ్చింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా” అని పోస్టు పెట్టారు.

## మళ్లీ ‘సెంచరీ’ కొట్టేనా.. ఈ ఆసియా క్రీడల్లో ర్యాంక్ మారేనా?



ఆసియా క్రీడలు 2026 ఎడిషన్ జోరుగా సాగుతోంది. అథ్లెట్లు పతకాల వేటలో పోటీపడుతున్నారు. గత సీజన్‌లో ‘సెంచరీ’ కొట్టిన భారత్ మరోసారి ఆ మార్క్‌పైనే గురి పెట్టింది. మునుపటి కంటే ఎక్కువ పతకాలు సాధించి ర్యాంకింగ్‌లోనూ ముందుకు దూసుకెళ్లాలనేదే ‘టీమ్‌ఇండియా’ లక్ష్యం. జపాన్ వేదికగా జరుగుతోన్న ఆసియా క్రీడల్లో ప్రస్తుతం భారత్ 17 పతకాలు సాధించింది. క్రికెట్ నుంచి స్వర్ణం.. షూటింగ్ (4), వుషు(1), వెయిట్ లిఫ్టింగ్ (1), 4ఀ400 రిలేలో రజతాలు వచ్చాయి. షూటింగ్ (4), మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (1), బ్యాడ్మింటన్ పురుషుల టీమ్(1), రోయింగ్(1), సాఫ్ట్ టెన్నిస్ (1), 10వేల మీటర్ల రేసులో కాంస్యాలు దక్కాయి. ప్రస్తుతం పతకాల పట్టికలో భారత్ 15వ స్థానంలో ఉంది.

**అప్పుడు అలా..**

చైనా వేదికగా జరిగిన గత ఆసియా క్రీడల్లో భారత్ (౧ముఎ ×అంఖు అఅ౼ాంఖుఅ +ఖఎవం) అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలను గెలుచుకుంది. మొత్తం 107 పతకాలతో పట్టికలో నాలుగో స్థానంతో ఆ క్రీడలను ముగించింది. అత్యధికంగా అథ్లెటిక్స్‌లోనే 29 పతకాలు వచ్చాయి. ఈసారి కూడా అథ్లెటిక్స్‌పై భారీగానే అంచనాలు ఉన్నాయి. ఆ సంఖ్య కనీసం 40 వరకూ చేరుతుందని అంటున్నారు విశ్లేషకులు.

**ఈ క్రీడల్లో అవకాశం..**

అథ్లెటిక్స్: స్టీపుల్ ఛేజ్, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, హెప్టాథ్లాన్, ట్రిపుల్ జంప్, 100 మీ, 200 మీ పరుగు పందెం, 10వేల వాకింగ్, మిక్స్‌డ్ 4ఀ400 రిలే..

షూటింగ్: ఈ క్రీడలో ఇప్పటికే కొన్ని పతకాలను భారత్ సాధించింది. సెప్టెంబర్ 26 నుంచి మరిన్ని ఈవెంట్లు రానున్నాయి.

ఆర్చరీ: భారత్‌కు అత్యంత కీలకమైన విభాగం. ఇది కూడా శనివారం నుంచి మొదలు.

బాక్సింగ్: ఈ విభాగంలో లవ్లీనా, సుమిత్ కుండు, పర్వీన్ హుడా వంటి వారు పతకాల వేటలో ఉన్నారు.

రెజ్లింగ్: ఈసారి 18 మంది రెజ్లర్లు బరిలోకి దిగారు. సెప్టెంబర్ 29 నుంచి పోటీలు మొదలు.

బ్యాడ్మింటన్: వ్యక్తిగత ఈవెంట్లు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. పీవీ సింధు, ఉన్నతి, లక్ష్యసేన్, ఆయుష్ శెట్టి బరిలోకి దిగుతారు.

జూడో: భారత్ నుంచి ముగ్గురు బరిలో ఉన్నారు. అస్మితా, యామిని, ఇనుంగన్‌బి వ్యక్తిగత విభాగం పోటీలు నెలాఖరున ప్రారంభమవుతాయి.

హాకీ: భారత హాకీ మహిళా, పురుష జట్లు సెమీస్‌కు చేరువగా ఉన్నాయి. ప్రస్తుతానికి ఆయా గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాయి.

కబడ్డీ: భారత పురుషుల కబడ్డీ జట్టు ఇప్పటికే సెమీస్‌కు చేరుకుంది. మహిళా జట్టు కూడా దాదాపు ఖాయం చేసుకోనుంది. దీంతో రెండు పతకాలు వచ్చినట్లే.

క్రికెట్: ఇప్పటికే భారత మహిళా జట్టు స్వర్ణం నెగ్గింది. పురుషుల జట్టు

# విరాట్-రోహిత్..

## 2027 ప్రపంచకప్ గెలవాలి: రింకు సింగ్




వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌లో స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడుతారా? అనే దానిపై కొంతకాలంగా చర్చ జరుగుతూనే ఉంది. ప్రతిష్ఠాత్మక టోర్నీకి వీరిని విస్మరించొద్దని కొందరు సూచిస్తుండగా.. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. దీంతో రో-కో (=శీ-ఖశీ) భవిష్యత్తుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో టీమ్‌ఇండియా బ్యాటర్ రింకు సింగ్ (=అఅనిబ ాఅఅస్త్రష్ట) ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విరాట్-రోహిత్ కలిసి 2027 వన్డే ప్రపంచకప్ నెగ్గితే చూడాలని ఉందని ఆకాంక్షించాడు.

“విరాట్ భాయ్, రోహిత్ భాయ్.. ఇద్దరూ లెజెండ్స్. వీరు ప్రపంచకప్‌లో ఆడాలని, ట్రోఫీ గెలుచుకునే జట్టులో భాగంగా ఉండాలని నేను మాత్రమే కాదు.. యావత్ దేశం ఆశిస్తోంది. అదే జరిగితే దేశం మొత్తానికీ అదో గొప్ప క్షణం అవుతుంది. ఎందుకంటే ఇదే వారికి చివరి ప్రపంచకప్ కావొచ్చు. ఇక, మనం చాలా కాలంగా వన్డే ప్రపంచ కప్‌ను అందుకోలేదు. చివరిసారిగా 2011లో జరిగిన మెగా టోర్నీలో విజయం సాధించాం. ఇప్పుడు గెలిస్తే రో-కోకి కూడా గొప్పగా ఉంటుంది. అందువల్ల వీరిద్దరూ జట్టులో ఉండి, దేశానికి ట్రోఫీ అందిస్తారని ఆశిస్తున్నా” అని రింకు వ్యాఖ్యానించాడు.

**డిసెంబర్‌లో ఐపీఎల్ 2027 వేలం.. వేదికను ప్రకటించిన సైకియా**

2024లో పొట్టి ప్రపంచకప్ గెలిచి సంతోషంగా, సంతృప్తిగా అంతర్జాతీయ టీ20లకు గుడ్‌బై చెప్పారు రో-కో. ఆ తర్వాత ఏడాదిలోనే టెస్టులకూ వీడ్కోలు పలికారు. అప్పటి నుంచి మిగిలిన ఏకైక ఫార్మాట్ వన్డేల్లో వీరు ఎంతకాలం కొనసాగుతారనే ప్రశ్నలు ఎదురవుతూనే ఉన్నాయి. వయసు, ఫిట్‌నెస్‌ను పరిగణనలోకి తీసుకుంటే వచ్చే ఏడాది వీరిని వన్డే ప్రపంచకప్‌లోకి తీసుకుంటారా? లేదా అనేదానిపై సందేహాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఇటీవల రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడనే వార్తలూ వినిపించాయి. వాటికి చెక్ పెడుతూ లార్డ్స్‌లో శతకంతో అదరగొట్టాడు హిట్‌మ్యాన్. ఈ నెలాఖరులో సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌లో వీరిద్దరూ ఆడనున్నారు.

కోహ్లీ ఇప్పటి వరకు 314 వన్డేల్లో 14,941 పరుగులు సాధించాడు. ఇందులో 54 సెంచరీలు, 79 అర్ధశతకాలున్నాయి. రోహిత్ 288 వన్డే మ్యాచుల్లో 11,895 పరుగులు చేశాడు. ఇందులో 34 సెంచరీలు, 62 అర్ధశతకాలు ఉన్నాయి. ఈ ఏడాది ఆరు ఇన్నింగ్స్ ఆడిన విరాట్.. 106 స్ట్రైక్ రేటుతో 384 పరుగులు చేశాడు. రోహిత్ 9 ఇన్నింగ్స్‌ల్లో 379 పరుగులు నమోదు చేశాడు.




## చివరి నిమిషంలో జట్టులోకి వచ్చి.. రజతంతో మెరిసి..!

ఆసియా క్రీడల్లో భారత పతకాల వేట కొనసాగుతోంది. వుషు 60 కిలోల విభాగంలో మన అథ్లెట్ రోషిబినా దేవి రజతం దక్కించుకుంది. గురువారం జరిగిన ఫైనల్ (ఔబంష్ట్రబ ఖీఅఖుశ్రీ) మ్యాచ్‌లో చైనా అథ్లెట్ జాంగ్ షియావు చేతిలో 0-2తో ఓటమి పాలైన రోషిబినా రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే, ఈ టోర్నీకి (౹ాంఖుఅ +ఖఎవం) చివరి నిమిషంలో ఎంపికైన రోషిబినా (=శీంష్ట్రఅఎఅఖు ణవజఅ).. రజతంతో మెరవడం విశేషం.

మణిపుర్‌కు చెందిన రోషిబినా 2018లో జరిగిన ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించింది. ఆ తర్వాత 2021లో జరిగిన ఇదే పోటీల్లో రజతం సొంతం చేసుకుంది. ఈసారి కూడా సిల్వర్ మెడల్ సాధించి.. ఆసియా క్రీడల్లో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. వాస్తవానికి ఈ ఏడాది ఆసియా క్రీడలకు ముందు నిర్వహించిన ట్రయల్స్‌లో దివ్యాంశి చౌదరి చేతిలో రోషిబినా ఓటమిపాలైంది. దీంతో జట్టులో చోటు దక్కలేదు. కానీ, దివ్యాంశికి గాయం కావడంతో చివరి నిమిషంలో జాతీయ ఫెడరేషన్ సెలెక్టర్లు రోషిబినాను ఎంపిక చేశారు. వారి నిర్ణయం సరైందేనని ఆమె పతకంతో నిరూపించింది.

# ఏఐ వాడకంలో హద్దులు మీరొద్దు!




**ఈ రోజుల్లో ఉద్యోగం సాధించడం ఎంత కష్టమో, దాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టంగా మారింది. ఏఐ వచ్చాక.. ఆ శ్రమ మరింత ఎక్కువైంది. అందుకే, జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా నైపుణ్యాలను నేర్చుకోవడమే అసలైన విద్యగా భావిస్తున్నారిప్పుడు. అన్నింటికీ మించి పని ప్రదేశంలో ఏఐ టూల్స్ వాడకం తప్పనిసరిగా మారింది. ఈ క్రమంలో కొందరు వాడకూడని చోట్లా, అవసరం లేని దగ్గరా.. వాటిని ఉపయోగిస్తూ కెరియర్‌ని ప్రశ్నార్థకం చేసుకుంటున్నారు.**



### ఏఐ వాడకంలో జాగ్రత్తలు

- అవసరం లేని చోట ఏఐ వాడొద్దు
- సంస్థ రహస్య సమాచారాన్ని షేర్ చేయొద్దు
- స్వంత ఆలోచనలకు బదులు పూర్తిగా ఏఐపై ఆధారపడొద్దు

గతంతో పోలిస్తే ప్రస్తుతం ఆఫీస్ పనుల్లో కచ్చితత్వాన్ని పెంపొందించడంతో పాటు అవి మరింత వేగవంతంగా పూర్తయ్యేందుకు ఏఐ టూల్స్ లేదా ఏజెంట్లు ఉద్యోగులకు బాగా సహకరిస్తున్నాయి. అయితే, ఇది నాణేనికి ఒక వైపే. ఆ టూల్స్ ఎంతవరకు వాడాలో, ఎక్కడెక్కడ ఉపయోగించాలో తెలియకపోతే మాత్రం కెరియర్ ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాళ్లే కాదు.. ఇటీవల విడుదలైన ఓ సర్వే కూడా వాడకూడని దగ్గరా ఉద్యోగులు ఏఐ టూల్స్‌ని ఎంతగా ఉపయోగిస్తున్నారో స్పష్టం చేసింది. దాని ప్రకారం.. ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరమైన టాస్కులను 37 శాతం ఉద్యోగులు ఏఐ టూల్స్‌తోనే పూర్తిచేస్తున్నారట. మరో 35 శాతం మందేమో రహస్యంగా ఉంచాల్సిన వర్క్‌ప్లేస్ కమ్యూనికేషన్ కోసం వాడుతున్నారట. సోషల్ లేదా వ్యక్తిగత అనుబంధాల విషయంలో ఏఐని వాడే వారిని సహోద్యోగులు ఒకింత నెగిటివ్‌గా చూస్తున్నారట. అంతేకాదు.. అటువంటి వాళ్లతో అంటీముట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మూడు అంశాల్లో ఏఐని వాడేముందు కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచిస్తున్నారు. అవేంటంటే..

**ముందే అడగండి**

బాస్ లేదా సహచరుల నుంచి ముందస్తుగా ఎటువంటి అనుమతి తీసుకోకుండా మీటింగుల్లో ఏఐ నోట్‌మేకర్స్‌ను లేదా ట్రాన్స్‌క్రిప్షన్ టూల్స్‌ను వాడటాన్ని అతిపెద్ద వర్క్‌ప్లేస్ మిస్టేక్స్‌గా భావిస్తున్నారు. ఆఫీసుల్లో ఫాథోం, ఒట్టర్, గ్రనోలా లాంటి ఏఐ అసిస్టెంట్ల వాడకం బాగా పెరుగుతోందనీ, వాటి వల్ల సమావేశాల్లో సహజత్వం లేకుండా పోతూ.. రోబోటిక్‌గా అనిపిస్తోందనీ ఓ కెరియర్ ఎక్స్‌పర్ట్ తన ప్రత్యక్ష అనుభవాన్ని వివరించారు. ఏఐ టూల్స్‌తో మీటింగుల్లో మినిట్స్‌ని రికార్డింగ్ చేసేందుకూ లేదా నోట్స్ రాసేందుకూ కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ టూల్స్ వాడాల్సిన అవసరం ఉందంటే.. మీటింగ్‌ని ముందు హ్యూమన్ ఇంటరాక్షన్‌తో ప్రారంభించి.. ఆ తర్వాత అక్కడున్న వాళ్ల అనుమతితో ఆటోమేట్ విధానానికి వెళ్లడం ఉత్తమమట.

**అది మిస్సవ్వొద్దు**

ఆఫీసులన్నాక ప్రొఫెషనల్‌గానే కాదు.. సహోద్యోగులతో వ్యక్తిగత అనుబంధాలూ ముఖ్యమే. ఎందుకంటే ఇంటి కంటే ఎక్కువ సమయం గడిపేది పని ప్రదేశాల్లోనే కాబట్టి. కష్టసమయాల్లో ఆ బంధాలే సహానుభూతిని ఇస్తాయి. అయితే, మానవీయతతో స్పందించాల్సిన చోటా కొందరు ఉద్యోగులు ఏఐ టూల్స్ వాడుతున్నారట. మన ఓదార్పు చిన్నదే కావొచ్చు, అది వాళ్ల కష్టాన్ని తీర్చలేకనూపోవచ్చు.. అయినా, ఏ పరిస్థితుల్లోనైనా మేం అండగా ఉన్నామంటూ మనస్ఫూర్తిగా మనం ఇచ్చే ఆ ధైర్యమే వాళ్లకు ఎంతో ఊరటనిస్తుంది. ఆఫీసు బంధాలు కృత్రిమంగా కనిపించొద్దంటే.. దయ, జాలి, ఓదార్పు లాంటి విషయాల్లో సహజంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ఒకవేళ ఏఐతో డ్రాఫ్ట్ సిద్ధం చేసుకున్నా.. ఉన్నది ఉన్నట్టుగా కాకుండా కాస్త మీవైన మాటలు జోడించి మార్పులు చేసిన తర్వాతే మెసేజ్/ మెయిల్ పంపించడం మంచిది. అది అవతలి వ్యక్తి పట్ల మన సానుకూల భావనను తెలియజేస్తుంది.

**ముఖ్యమైన అంశాల్లో**

ఆఫీసుల్లో సహోద్యోగులతోనో, బాస్‌తోనో ఈ-మెయిల్ల ద్వారా రకరకాల సంభాషణలు జరుగుతుంటాయి. తమ పాండిత్యం ప్రదర్శించాలనే ఆత్రుతతో వాటికీ ఏఐ సాయం తీసుకుంటారు కొందరు. కష్టతరమైన పదాలు వాడుతూ, వాక్య నిర్మాణాన్ని సంక్లిష్టం చేస్తుంటారు. అర్థం కాకుండా ఎంత గజిబిజిగా రాస్తే, అంతటి సమర్థులనుకుంటారని వాళ్ల ఉద్దేశం. ఇలాంటి పనులతో ఎలాంటి మేలూ జరగదు. అందుకే, పనికి సంబంధించిన వాటితో పాటు పర్ఫార్మెన్స్, నిర్ణయాలు, కొత్త ఆలోచనలకు సంబంధించిన ముఖ్య విషయాల్లో సొంత తెలివినే ఉపయోగిస్తే మంచిది. ఒకవేళ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకున్నా.. ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకున్నాకే మెసేజ్‌ని పంపించాలి. ముఖ్యమైన పనుల విషయంలో ఏమాత్రం పొరపాట్లు దొర్లినా.. పై అధికారులు లేదా యాజమాన్యం దాన్ని మన నిర్లక్ష్యానికి ప్రతీకగానే భావించే ప్రమాదం ఉంది. అది మన కెరియర్‌లో ఒక రెడ్ ఫ్లాగ్‌గా మిగిలిపోతుంది.

సినిమా డైలాగ్ 'ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినోడు గొప్పోడు' మాదిరి- 'ఏఐని ఎలా వాడాలో కాదు.. ఎక్కడ వాడకూడదో తెలిసినోడు గొప్పోడు'లా మనకు మనం అన్వయించుకోవాలి. ఇంకా టూల్స్ విషయంలో వర్క్‌ప్లేస్ ఎటికెట్స్ పాటిస్తే, మనల్ని వేలెత్తి చూపే అవకాశం ఎవరికీ ఉండదు.

# సెన్సెక్స్ 1248 పాయింట్లు డౌన్.. 5 లక్షల కోట్లు ఆవిరి




: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల కారణంగా చమురు ధరలు, బాండ్ రాబడులు పెరగడం ప్రతికూల ప్రభావం చూపింది. దీనికితోడు రూపాయి బలహీన పడడం, అమెరికా ఫెడ్ మరోసారి వడ్డీ రేట్లు పెంచుతుందన్న భయాలు సూచీలను ప్రభావితం చేశాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా పతనం కాగా.. నిఫ్టీ 23,063 పాయింట్లకు పడిపోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.480 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 74,272.40 (క్రితం ముగింపు 74,828.25) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 73,563.92 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1247.71 పాయింట్లు కుంగి.. 73,580.54 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 383.70 పాయింట్లు క్షీణించి 23,063.10 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.95గా ఉంది. సెన్సెక్స్ 30లో ఎన్‌టీపీసీ మినహా మిగతా అన్నీ షేర్లు నష్టాలను చవిచూశాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండిగో, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 105.23 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్స్ ధర 4,252.79 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

లిస్టింగ్ తర్వాత 5% జంప్.. టాప్-10 జాబితాలోకి చీూజు

మార్కెట్ పతనానికి కారణాలు ఇవీ..

ప్రపంచవ్యాప్తంగా బాండ్లపై రాబడులు పెరగడం ఈక్విటీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికాలో 10 ఏళ్ల యూఎస్ ట్రెజరీ రాబడులు 5.11 శాతం దాటాయి.

2007 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. సాధారణంగా బాండ్ రాబడులు పెరిగితే భారత్ వంటి వర్ధమాన దేశాల ఈక్విటీ మార్కెట్లపై మదుపర్లకు ఆసక్తి తగ్గుతుంది.

అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర మరోసారి పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. 100 డాలర్లకు దిగువకు చేరినట్లే చేరిన క్రూడ్.. మళ్లీ 105 డాలర్ల స్థాయికి చేరింది. యుద్ధాన్ని ముగించే విషయంలో అమెరికా- ఇరాన్ మధ్య విభేదాలు కొనసాగుతుండటం దీనికి కారణం. అమెరికా ఒత్తిళ్లకు ఏమాత్రం తలొగ్గబోమని ఐక్యరాజ్యసమితి వేదికగా ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించడం మరో కారణం.

యూఎస్ ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్లను పెంచుతుందన్న అంచనాలతో ప్రపంచ ఈక్విటీలపై ఒత్తిడి మరింత పెరిగింది. పెరుగుతున్న ముడి చమురు ధరలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయన్న భయాలు నెలకొన్నాయి. దీంతో అవసరమైతే మరిన్ని పెంపులు ఉంటాయని ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ మైఖేల్ బార్ పేర్కొనడం ఇందుకు నేపథ్యం.

దేశీయంగా బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ తీసుకొచ్చిన కొత్త ప్రతిపాదనల వల్ల బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ మరింత క్షీణించడం కూడా సూచీలపై ప్రభావం చూపాయి.

## అమెజాన్, మీషోతో జట్టు కట్టిన యూట్యూబ్..
# క్రియేటర్లకు మరింత ఆదాయం




ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం యూట్యూబ్. భారత్‌లోని తన కంటెంట్ క్రియేటర్ల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి అధిక ఆదాయం అందించాలనే లక్ష్యంతో షాపింగ్ అఫిలియేట్ ప్రోగ్రామ్‌ను మరింత విస్తరించింది. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, మింత్ర, నైకా వంటి ఇ-కామర్స్ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్న యూట్యూబ్.. కొత్తగా అమెజాన్, అజియో (రాయిలశీ), మీషో, స్నాప్‌డీల్, టాటా జూటాతో జట్టుకట్టినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. “స్థానిక క్రియేటర్లకు అదనపు ఆదాయం కల్పించాలనే ఉద్దేశంతో షాపింగ్ అఫిలియేట్ ప్రోగ్రామ్‌ను విస్తరించాం. మా వ్యాపార భాగస్వాముల ఉత్పత్తులు వారికి అధిక సంపద సృష్టిస్తాయి” అని యూట్యూబ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గుంజన్ సోని తెలిపారు.

**కొత్త ఏఐ టూల్స్**

ఆస్క్ యూట్యూబ్ ఫర్ షాపింగ్ అనే కొత్త ఏఐ టూల్‌ను యూట్యూబ్ తీసుకొచ్చింది. వీడియో చూస్తున్నప్పుడే నేరుగా టెక్స్ట్ లేదా వాయిస్ రూపంలో వీక్షకులు ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకోవచ్చు. అంతర్జాతీయ వీక్షకుల కోసం.. అందుకు తగినట్లుగా స్థానిక కరెన్సీలో డీల్స్ మారేలా ట్యాగ్స్ ఆటోమేటిక్‌గా అప్‌డేట్ అయ్యేలా ఏఐ టూల్ తీసుకొచ్చింది.

**షాపింగ్ అఫిలియేట్ ప్రోగ్రామ్ అంటే..**

ఈ ప్రోగ్రామ్‌ను యూట్యూబ్ 2024లో తీసుకొచ్చింది. ఇ-కామర్స్ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకొని.. వారి ఉత్పత్తులను అర్హత కలిగిన కంటెంట్ క్రియేటర్లు తమ వీడియోలు, షార్ట్స్ లేదా లైవ్‌స్ట్రీమ్‌లలో ట్యాగ్ చేయొచ్చు. వీక్షకులు ఆ ట్యాగ్‌ను క్లిక్ చేసి ప్రొడక్ట్స్ కొనుగోలు చేస్తే క్రియేటర్లకు ఆదాయం వస్తుంది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 రోజుల ముందే జీతం



దిల్లీ: దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలాఖరులో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సెప్టెంబర్ నెల జీతాలు, పెన్షన్‌ను ఐదు రోజుల ముందే వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. నెలాఖరులో వేతన చెల్లింపులకు ఆటంకం కలగకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు బ్యాంకు సమ్మె నేపథ్యంలో ఈ నెల 27న (ఆదివారం) బ్యాంకులు పనిచేయాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. దీంతో ఆ రోజు ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు తెరుచుకోనున్నాయి.

### యంగ్ టాలెంటెడ్ హీరో వివస్వాన్ ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం

# "మత్స్య" గ్లింప్స్ రిలీజ్



యంగ్ టాలెంటెడ్ హీరో వివస్వాన్ నటిస్తున్న ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం "మత్స్య". ఈ చిత్రంతో వివస్వాన్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రాన్ని జి.బి.ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సంహిత గణపతి ఇంటూరి నిర్మిస్తున్నారు. రవి గోలి, తేజ కనకాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు "మత్స్య" సినిమా అఫీషియల్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ టాప్ క్వాలిటీ విజువల్స్, వీఎఫ్ఎక్స్ తో ఒక కొత్త సినిమాటిక్ వరల్డ్ ను పరిచయం చేసింది.

'అమ్మా కొత్త బెడ్ టైమ్ కథ చెప్పమ్మా..! అంటూ బాబు అమ్మను అడగగా, ఒక ఫిష్ కథ చెప్పనా అంటూ అమ్మ చెప్పే డైలాగ్ తో "మత్స్య" గ్లింప్స్ మొదలవుతుంది. ఎన్నో వింతలు, అద్భుతాలు, ఒక ట్రావెలర్ ఉండే ఆ కథను అమ్మ చెబుతుంటే హీరో క్యారెక్టర్ ను కలర్ ఫుల్ గా పరిచయం చేశారు. గ్లింప్స్ లో వివస్వాన్ స్టైలిష్ లుక్, అప్పీయరెన్స్, బాడీ లాంగ్వేజ్ తో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రంతో ఒక ప్రామిసింగ్ యంగ్ హీరోగా వివస్వాన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. గ్లింప్స్ చివరలో హీరో ఉన్న బోట్ కింద నుంచి మిథికల్ ఫిష్ వెళ్లడం ఆసక్తి కలిగిస్తోంది. "మత్స్య" చిత్రంలో ఫోక్ లోర్, అడ్వెంచర్ వంటి అంశాలను మేళవించి ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపించబోతున్నట్లు గ్లింప్స్ తో తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

నటీనటులు – వివస్వాన్, తదితరులు

టెక్నీషియన్స్

ప్రొడక్షన్ డిజైనర్ – అవినాష్ కొల్ల

కాస్ట్యూమ్ డిజైనర్ – దేవపుత్రి

ఎడిటర్ – పి.ఎస్.రెడ్డి

డీవోపీ – సురేష్ సారంగం

మ్యూజిక్ – ఉజ్వల్ గుప్తా

డైలాగ్స్ – జే కృష్ణ

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – రాజీవనేత్ర

ప్రొడ్యూసర్ – సంహిత గణపతి ఇంటూరి

స్టోరీ, డైరెక్షన్ – రవి గోలి, తేజ కనకాల

డిజిటల్ – హౌస్ ఫుల్

పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

# అక్టోబర్ 16న రానున్న విజయ్ ఆంటోని 'నాన్న కుట్టి'

కంటెంట్ బేస్డ్ చిత్రాల్ని చేస్తూ విజయ్ ఆంటోని తనకంటూ ఓ మంచి బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్నారు. అలాంటి విజయ్ ఆంటోని ప్రస్తుతం 'నాన్న కుట్టి' అంటూ ఆడియెన్స్ ముందుకు రానున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ హీరోగా చేస్తున్న చిత్రం 'నాన్న కుట్టి'. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దసరా సందర్భంగా ఈ మూవీని అక్టోబర్ 16న విడుదల చేయబోతోన్నారు. దసరా సెలవులు కలిసి వచ్చేలా ఈ మూవీ రిలీజ్‌ని ప్లాన్ చేసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లను గమనిస్తే.. ఈ సినిమాలో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌ని ప్రధానంగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది.

ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.

రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు.

యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

తారాగణం : విజయ్ ఆంటోని, ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు

సాంకేతిక సిబ్బంది:

రచయిత ఒ దర్శకుడు: ము. మారన్

నిర్మాత: మీరా విజయ్ ఆంటోని

సహ నిర్మాత: సర్వంత్ రామ్ క్రియేషన్స్ (రామాంజనేయులు జవ్వాజి)




సంగీతం: విజయ్ ఆంటోని

సినిమాటోగ్రఫీ: రాజీవ్ రాజేంద్రన్

ఎడిటర్: విజయ్ ఆంటోని

ప్రొడక్షన్ డిజైనర్: ఎ రాజా

కాస్ట్యూమ్స్: జి అనూష మీనాక్షి

౹=ూ: సాయి సతీష్

# 'లవ్ ఒ వార్' ఫస్ట్ లుక్‌లో రణ్‌బీర్ కపూర్ – అదిరిపోయే కొత్త అవతార్

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'లవ్ ఒ వార్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ వంటి ముగ్గురు స్టార్ హీరోహీరోయిన్లు కలిసి నటిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన రణ్‌బీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రణ్‌బీర్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. సంజయ్ లీలా భన్సాలీ సినిమాల్లో కనిపించే గ్రాండ్ విజువల్స్, రిచ్‌నెస్ ఈ పోస్టర్‌లోనూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. రణ్‌బీర్ ఇప్పటివరకు కనిపించని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పోస్టర్‌కు జత చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా విజువల్స్‌కు అద్భుతంగా సరిపోయింది. సంగీతం విషయంలో భన్సాలీ మార్క్ మరోసారి కనిపించింది.

ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన మేకర్స్ "వోహ్ రుత్బా, వోహ్ రౌబ్, వోహ్ జునూన్!" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. 'లవ్ ఒ వార్' చిత్రం 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాను హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు.









# డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలతా దేవిపై దాడి

**జనరల్ బాడీ సమావేశంలో ఉద్రిక్తత**

**చంపుతామని బెదిరింపులు.. పోలీసులకు ఫిర్యాదు**

హైదరాబాద్: తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (ఒఖీణఋూ) జనరల్ బాడీ సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తోపులాట, కేకలతో ఫిల్మ్‌ఛాంబర్ ఆవరణ ఒక్కసారిగా రణరంగంగా మారిపోవడంతో తోటి సినీ కార్మికులు, పరిశ్రమ పెద్దలు సైతం దిగ్భ్రాంతికి గురయ్యారు. అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవిపై కొందరు వ్యక్తులు భౌతిక దాడికి పాల్పడ్డారని, తనను చంపుతామని బెదిరించారని ఆరోపిస్తూ ఆమె బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఇందిరానగర్‌లోని రాఘవ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమావేశాన్ని అడ్డుకోవడంతో పాటు అసోసియేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన రికార్డులను అక్రమంగా తీసుకెళ్లేందుకు కొందరు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించారని సుమలతా దేవి ఆరోపించారు.

**రికార్డులు తీసుకెళ్లేందుకు యత్నం**

మినిట్స్ బుక్, అజెండా పత్రాలు, ఇతర ముఖ్యమైన అసోసియేషన్ రికార్డులను కొందరు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా తాను అడ్డుకున్నానని ఆమె తెలిపారు. ఈ క్రమంలో కొందరు మహిళలు, ఇతర వ్యక్తులు తనను చుట్టుముట్టి దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు అడ్డుకునేందుకు ప్రయత్నించిన అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు ఎం. రాములు, సమిలి అనే మహిళపై కూడా దాడి చేసి గాయపరిచినట్లు ఆరోపించారు.



**పలువురిపై ఆరోపణలు**

రఘు మాస్టర్ తరఫున ఉన్న కొందరు లేడీ డ్యాన్సర్లు తనపై పథకం ప్రకారమే మూకుమ్మడిగా దాడి చేశారని, తనను తీవ్రంగా కొట్టి అసభ్య పదజాలంతో దూషించారని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడిలో లిఖిత, పూజిత, కళ్యాణి, సుమతి, విమల, కోకిల, మాధుర్య, శృతి, శ్రీదేవి, ఏడుకొండల శ్రీను తదితరులు పాల్గొన్నట్లు ఫిర్యాదులో సుమలతా దేవి పేర్కొన్నారు. అదేవిధంగా శేఖర్ మాస్టర్, రఘు మాస్టర్, భాను మాస్టర్, అజయ్ సాయి మాస్టర్, జోసెఫ్ ప్రకాష్ మాస్టర్ తదితరులు మరో అసోసియేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తూ ప్రస్తుత అసోసియేషన్‌లో విభేదాలు సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామాల వెనుక ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని ప్రోత్సాహం, పాత్ర ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ, దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు.

**పదవికి రాజీనామా చేయాలని బెదిరింపులు**

తాను అధ్యక్ష పదవికి రాజీనామా చేయకపోతే చంపేస్తామని కొందరు తీవ్రంగా బెదిరించినట్లు సుమలతా దేవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.



**సీసీటీవీ, మొబైల్ వీడియోలు పరిశీలించాలని విజ్ఞప్తి**

ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి రాఘవ గెస్ట్ హౌస్‌లోని సీసీటీవీ ఫుటేజ్, సమావేశానికి సంబంధించిన మొబైల్ వీడియోలు, ఆడియో రికార్డులను సేకరించి పరిశీలించాలని ఆమె పోలీసులను కోరారు. అలాగే తీసుకెళ్లినట్లు ఆరోపిస్తున్న మినిట్స్ బుక్, అజెండా పత్రాలు, ఇతర అసోసియేషన్ రికార్డులను రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

దాడికి పాల్పడిన వారిపై బీఎన్ఎస్ (దీచీూ)తో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, ఘటన వెనుక ఉన్నట్లు ఆరోపిస్తున్న వ్యక్తుల పాత్రపై నిష్పాక్షికంగా విచారణ జరపాలని సుమలతా దేవి పోలీసులను కోరారు.

# అతడు నాకు సొంతమైనా క్రష్ తగ్గట్లేదు: రష్మిక ఎమోషనల్ పోస్ట్

విజయ్ దేవరకొండ , రష్మిక వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన తరువాత తొలిసారి జంటగా నటిస్తున్న చిత్రం 'రణబాలి' (=ఖుఋుఝుశ్రీఱ). సింగనమల బొబ్బిలి రణబాలిగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తుండగా, ఆయన భార్యగా జయమ్మ పాత్రలో రష్మిక కనిపించనున్నారు. ఈ సినిమాలోని ఇప్పటికే విడుదల చేసిన 'ఏందయ్యా సామీ..' పాటకు మంచి స్పందన వస్తోంది. అందులో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. తాజాగా ఆ పాట క్లిప్‌ను రష్మిక ఇన్‌స్టాలో పంచుకుంటూ, విజయ్‌పై తన ప్రేమను వ్యక్తం చేయడం విశేషం.

"అతడు పూర్తిగా నాకే సొంతమయ్యాడు. కానీ తనపై క్రష్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇదేం విచిత్రమో" అని రష్మిక పోస్ట్ చేయగా, విజయ్ దీనికి తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు. "నేను ఎంతో అదృష్టవంతుడిని. జయమ్మను మిస్ అవుతాను కానీ, నువ్వు జీవితాంతం నా దగ్గరే ఉంటావు" అని విజయ్ స్పందించారు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం చూసి నెటిజన్లు ముచ్చటపడుతున్నారు. ఇదిలా ఉండగా, రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కిస్తున్న 'రణబాలి' దసరా కానుకగా అక్టోబరు 16న విడుదల కానుంది.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
ఆరోగ్యం
తెలుగు దిన పత్రిక

శుక్రవారం సెప్టెంబర్ 25,2026

www.trinetnews.com

# తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

- తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలి
- చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు ఆదాయ వనరుల పెంపునకు ప్రణాళికలు
- పర్యాటక రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు పెంచాలి
- పర్యాటక ప్రదేశాల అభివృద్ధితో పాటు ఉపాధి, ఆదాయ వనరులు సృష్టించాలి
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం
- పాల్గొన్న పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

పర్యాటక అభివృద్ధి అంటే పర్యాటక సాంస్కృతిక శాఖ కేవలం పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడం మాత్రమే కాదని, తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం కూడా అందులో భాగమేనని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుతూ రాష్ట్ర పర్యాటక రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖల ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులు, శాఖ పరిధిలోని ఆస్తుల వినియోగం, బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పెట్టుబడులు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక బ్రాండింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా పర్యాటక శాఖకు చెందిన ఆస్తులను సమర్థంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. భవనాలు ఉన్న ఆస్తులు, ఖాళీ స్థలాలు, పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఆస్తులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే చర్యలు చేపట్టాలని సూచించారు.

### టూరిజం ద్వారా తెలంగాణకు గ్లోబల్ గుర్తింపు

తెలంగాణలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హిల్ టూరిజం తదితర విభాగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేలా విస్తృత స్థాయిలో బ్రాండింగ్, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

### చారిత్రక సంపద పరిరక్షణకు ప్రభుత్వ మద్దతు

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యతలో కీలక భాగమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రామప్ప వంటి చారిత్రక ప్రదేశాల్లో పరిరక్షణ, నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అదే సమయంలో కొత్త పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ బాధ్యతగా చేపట్టాల్సిన పరిరక్షణ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టగల అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సమతుల్యత పాటించాలని అధికారులకు సూచించారు.

### 'తెలంగాణ దర్శిని'కి ప్రాధాన్యం

విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచేందుకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సమావేశంలో చర్చించారు. విద్యార్థులను చారిత్రక ప్రదేశాలు, మ్యూజియంలు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా రాష్ట్ర వారసత్వంపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పర్యాటక రంగంపై చిన్న వయసు నుంచే ఆసక్తి పెంచడంతో పాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు వివరించారు.

### పెట్టుబడులకు అనుకూల వాతావరణం

పర్యాటక ప్రాజెక్టులకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. లీజు విధానాలు, ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి అవసరమైన చోట అన్ని శాఖల అధికారులతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలవ్యవధిలో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ.. పెట్టుబడులు, ఉపాధి, ఆదాయం పెరిగేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమాజంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి, ఫైనాన్స్ ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ స్నిగ్ధా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలి.

- సోలార్ బోర్లు,సోలార్ పెన్సింగ్ 90 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలి.
- 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలి.
- ఏపీ ఎస్టి కమిషన్ చైర్మన్ కు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు వినతి.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలోని ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ క్యాంప్ ఆఫీస్ నందు ఏపీ ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేయటం జరిగిందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ఏర్పడిన పోలవరం జిల్లా వ్యాప్తంగా ఎల్.ని.నో వర్షాలు కురువకపోవడంతో వర్షాధారం మీదే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ నిరు పేద రైతులు 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వరి పంట గానీ సిరి ధాన్యాలు (మిల్లెట్స్) పంటల గానీ వర్షాలు కురువకపోవడంతో ఎక్కడ వెయ్యలేదు.కావున వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్ర స్థాయిలో సర్వే చేసి అంచన వేసి పోలవరం జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాపాడాలని ప్రజలు జీవనోపాధి కోసం సిరి ధాన్యాలు (మిల్లెట్స్) ఆదివాసీ పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని,వి.బి.జీ.రామ్.జి పథకం ద్వారా 200 రోజులు పని దినాలు కల్పించాలని,ఆదివాసీ నిరు పేద రైతులకు సోలార్ బోర్లు,సోలార్ పెన్సింగ్ 90 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలని,2013 భూ సేకరణ చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని,టి.ఏ.సీ ట్రైబల్

# షాద్‌నగర్‌లో అంగరంగ వైభవంగా కార్యక్రమం

- మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరలక్ష్మి వెల్లడి
- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలిగా షాద్‌నగర్‌కు చెందిన బాస వరలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. షాద్‌నగర్‌లోని పద్మశాలి భవన్‌లో గురువారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పద్మశాలి సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలికి అభినందనలు తెలిపారు. గత నెలలో జరిగిన రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం సమావేశంలో బాస వరలక్ష్మిని జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షాద్‌నగర్ పద్మశాలి భవన్‌లో అధికారికంగా గురువారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాస వరలక్ష్మిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాస వరలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా



ఉందన్నారు. పద్మశాలి సంఘాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. షాద్‌నగర్ నుంచి తనను జిల్లా స్థాయి బాధ్యతలకు ఎంపిక చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో మహిళలకు సంబంధించిన సమస్యలు, వారి ప్రాధాన్యత, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించేందుకు ముందుంటానని ఆమె తెలిపారు. మహిళల సమస్యలను సంఘం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న బాలరాజు, జిల్లా కోశాధికారి బాస రాజేందర్, ఉపాధ్యక్షులు సిల్వర్ బిక్షపతి, ఏరువ రమేష్, గున్నాల చంద్రశేఖర్, విజ్జుల చిన్నయ్య, ఇస్నోగారి రామస్వామి, పల్నాటి లక్ష్మీనారాయణ, అడ్డేట్ల రాజు, భువనగిరి భాస్కర్, ఎంజాల నరేందర్, దాస రమేష్, పాలాది శివకుమార్, ఎదరే కృష్ణయ్య, పాలాది శ్రీనివాస్, పాలాది ఆంజనేయులు, ఇస్నాగారి హరికుమార్, శ్రీరాం మురళి, సాక రాములు, మునగపాటి నరసింహులు, పల్లాటి వేణుగోపాల్, ఎంజాల ఆంజనేయులు, చెరుకు రాములు, భాష గంగాధర్, తిలక్ శ్రీరామ్, వెంకటేశం,



నాగుల యాదగిరి, చెరుకు మహాలింగం, షాద్‌నగర్ మహిళా అధ్యక్షురాలు ఒగ్గు స్వాతి, 16వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి, కార్యదర్శి పల్లాటి ధనలక్ష్మి, మాజీ కార్యదర్శి భువనగిరి కావ్య, మాజీ కమిటీ సభ్యులు భాగ్యరేఖ, ఏలూరి వసంత, పల్లాటి స్వప్న, చెరుకు జయమ్మ, పల్లాటి సౌమ్య, జ్యోతి, అల్లాడా అపర్ణ, స్వర్ణలత, రేఖ టైలర్, కృష్ణవేణి తదితర మహిళా ప్రతినిధులు, సంఘం సభ్యులు పాల్గొని నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.

## అత్తాపూర్ పోలీసుల వైఖరిపై ములుగు న్యాయవాదుల నిరసన

- అడ్వకేట్‌పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** అత్తాపూర్ పోలీసుల వైఖరిని నిరసిస్తూ ములుగు జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అత్తాపూర్ పోలీసులు ఓ



అడ్వకేట్‌పై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ నిరసన చేపట్టినట్లు న్యాయవాదులు తెలిపారు.

అడ్వకేట్‌పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ములుగు బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరసన కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రయ్యతో పాటు సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్లు, వినయ్‌కుమార్, రంగోజు

## సంజీవపురం వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నిమర్జనం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** సంజీవపురం వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నిమర్జనం రోజు లడ్డూ వేలం పాటలో శ్రీ ఎస్ ఎస్ చక్రధరి ఒక లక్ష 14 వేల ఒక్క రూపాయికి లడ్డును దక్కించుకున్నారు 2018 లో కూడా దక్కించుకున్నారు ఈయన ప్రస్తుతం చిలకలగూడ ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు మరియు పద్మశాలి సంఘం సంజీవపురం లో కొనసాగుతున్నారు సంజీవపురం వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ రామగుండ జగదీష్ మరియు అధ్యక్షుడు చింతల రాజేందర్ మరియు కార్యవర్గ సభ్యులు గారికి అభినందనలు తెలియజేశారు

## గణేశుని దీవెనలతో ప్రజల కష్టాలు తొలగాలి బిఆర్ఎస్ నాయకులు మంద జగన్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** గణేశుని దీవెనలతో ప్రజల కష్టాలు తొలగాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు.



గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బాలగజాననాంద్ అసోసియేషన్ ఆర్గనైజర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లోని కష్టాలు,విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రశాంతత వెల్లివిరియాలని అన్నారు. గణనాథుని దీవెనలతో ప్రజలందరూ ఐకమత్యంతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, చింతకింది సాయి కిరణ్, దివ్య, సోనా, అఖిల్, కార్తిక్, సజిత్, చిన్న రవి, వేణుగోపాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ప్రత్యేక పూజలు పాల్గొన్న

### మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల గారు బిఆర్ఎస్ నాయకులు మంద జగన్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని సౌరాల బస్తి శ్రీనివాస్ నగర్ బుల్లెట్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల, బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ శ్యామల మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ వెంకట్ శేఖర్ సమీర్ చిన్న సంజయ్ మహేష్ చింతకింది మల్లేష్, కిషోర్ గౌడ్.ఒగ్గు శ్రీధర్ కర్నాటి ఆనంద్ కుమార్. గబ్బెట రాజు వల్లపు మురళి తౌటమ్ సతీష్. తిరుమల రవి. తిరుమల సంతోష్ దిండిగల్ శ్రీకాంత్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన రాములకు సన్మానం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**



పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామానికి చెందిన ఆర్. రాములు కు గౌరవ డాక్టరేట్ రావడం పట్టణానికి గర్వకారణమని వికారాబాద్ జిల్లా సి.ఆర్.పి. ఎఫ్,ఎం.వి.ఎఫ్ సభ్యులు అన్నారు.ఎం.వి.ఎఫ్ ఫౌండేషన్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, స్కూల్ డ్రాప్ అవుట్ల అడ్మిషన్లు వంటి సేవలకు రాములు కు గౌరవ డాక్టరేట్ ఢిల్లీలో అందుకున్నారు అని అన్నారు.సిఆర్పిఎఫ్ ఎం.వి. ఎఫ్ వికారాబాద్ జిల్లా సభ్యులు అందరూ కలిసి జిల్లా ఎంవీఎఫ్ కార్యాలయంలో రాములు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శివరాజ్, ఉపాధ్యక్షుడు అనంతరాములు,రంగారెడ్డి జిల్లా ఎం వి ఎఫ్ మాజీ ఇంచార్జ్ నర్సింలు,కాంగ్రెస్ నాయకులు పగిడ్యాల అనంతయ్య, వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్, జానీ, నర్సింలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగాల సత్తాను చాటనున్న 'రక్షా ఎక్స్‌పో 2026'

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** డిసెంబర్ 7 నుండి 9 వరకు హైదరాబాద్‌లోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'రక్షా ఎక్స్‌పో 2026'ను నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జజు గురువారం ప్రకటించారు. న్యూఢిల్లీలో జరిగిన 'న్యూస్18 డిఫ్‌కాన్ 2026' సదస్సులో ఆయన ప్రసంగిస్తూ.. ప్రపంచ స్థాయి ఏరోస్పేస్, రక్షణ రంగ కంపెనీలు, భారతీయ తయారీదారులు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లు, టెక్నాలజీ డెవలపర్లు ఈ ఎక్స్‌పోలో పాల్గొని తెలంగాణలో ఉన్న అవకాశాలను అన్వేషించాలని ఆహ్వానించారు. ఈ ఎక్స్‌పో ప్రధానంగా వ్యాపార వృద్ధిపై దృష్టి పెట్టనుంది. గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, భారతీయ కంపెనీలు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లు, ప్రొక్యూర్‌మెంట్ బృందాల మధ్య ప్రత్యేకంగా బిజినెస్-టు-బిజినెస్ (బీ2బీ) సమావేశాలు, ప్రత్యక్ష చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదిక వెండార్ల అభివృద్ధికి, సాంకేతిక భాగస్వామ్యాలకు మరియు భారతీయ సరఫరాదారులను దేశీయ, అంతర్జాతీయ సప్లై చైన్‌లలో అనుసంధానించడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో తయారీ కేంద్రాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , ప్రత్యేక ఇంజనీరింగ్ టెస్ట్ బెడ్‌లు, జాయింట్ వెంచర్ల ఏర్పాటుకు భారతీయ సరఫరాదారులను ఎంపిక చేసుకోవాలని గ్లోబల్ కంపెనీలను ప్రోత్సహించనున్నట్లు స్పష్టం చేశారు. పాల్గొనే కంపెనీలకు, కాబోయే వ్యాపార భాగస్వాములకు మధ్య




ముందే నిర్ధారించిన సమావేశాలను ఏర్పాటు చేయడానికి మిలిటరీ అటాచ్‌లు, కౌన్సులర్ ట్రేడ్ ఆఫీసులు కూడా సహకరిస్తాయని వివరించారు. రక్షా ఎక్స్‌పో 2026 లో ప్రత్యేకంగా ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ స్పేస్ కాంక్లేవ్, అధునాతన సాంకేతిక ప్రదర్శన, ఎయిర్ షో మరియు లైవ్ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. కంపెనీలు తమ డ్రోన్లు, కౌంటర్-డ్రోన్ సిస్టమ్స్, అటానమస్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు ల్యాండ్-బేస్డ్ రక్షణ పరికరాలను ప్రదర్శించవచ్చని అన్నారు. వివిధ దేశాలకు చెందిన పెవిలియన్‌లతో పాటు, భారతీయ ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక టెక్నాలజీ జోన్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

గ్లోబల్ కంపెనీలు తమ సీనియర్ లీడర్‌షిప్, ప్రొక్యూర్‌మెంట్ హెడ్‌లు మరియు సోర్సింగ్ బృందాలను ఈ సమ్మిట్‌కు పంపాలని ప్రధాన కార్యదర్శి ఆహ్వానించారు. ఎగ్జిబిషన్ స్పేస్‌ను బుక్ చేసుకోవాలని, తమ సామర్థ్యాలను ప్రదర్శించాలని, బీ2బీ సెషన్లలో పాల్గొనాలని మరియు పెట్టుబడి దారులు, సోర్సింగ్ భాగస్వామ్యాలు, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ సమ్మిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రసంగంలో, 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఏరోస్పేస్ మరియు రక్షణ రంగ ఎగుమతులలో సాధించిన 103 శాతం వృద్ధిని, అలాగే వ్యూహాత్మక పరిశోధనా సంస్థలు, డిఫెన్స్ పీఎస్‌యూలు మరియు దాదాపు 1,500 నుండి 2,000 ప్రెసిషన్-ఇంజనీరింగ్ ఎంఎస్‌ఎంఈలతో కూడిన బలమైన పర్యావరణ వ్యవస్థను ప్రధాన కార్యదర్శి హైలైట్ చేశారు. డ్రోన్లు, కౌంటర్-డ్రోన్ సిస్టమ్స్, ఏవియానిక్స్, అధునాతన మెటీరియల్స్, ప్రొపల్షన్, స్పేస్ టెక్నాలజీస్ మరియు ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ రంగాలలో రాష్ట్రం తన సామర్థ్యాలను విస్తరిస్తోందని ఆయన తెలిపారు.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 కు హాజరుకావాల్సిందిగా మరియు రక్షా ఎక్స్‌పో 2026 ను ప్రారంభించాల్సిందిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి వ్యక్తిగతంగా ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఏరోస్పేస్ మరియు రక్షణ రంగాలలో సోర్సింగ్ భాగస్వామ్యాలు, సాంకేతిక సహకారం, పెట్టుబడులు మరియు దీర్ఘకాలిక వ్యాపార సంబంధాలను సులభతరం చేసే ఫలితాధారిత పారిశ్రామిక వేదికగా రక్షా ఎక్స్‌పోను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రధాన కార్యదర్శి సంజయ్ జజు పేర్కొన్నారు.

# డిసెంబర్ 5 నుంచి 14 వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

**●భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలి: జేఈవో డా. ఎ. శరత్**





**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో జేఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది గత ఏడాదితో పోలిస్తే 15 నుంచి 20 శాతం వరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

**అమ్మవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు**

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జేఈవో ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. పంచమి తీర్థం రోజున భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో ఆదేశించారు.

పంచమి తీర్థం రోజున భక్తుల కోసం పటిష్టమైన క్యూ లైన్లు, బ్యారికేడ్లు, భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు 4 హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని ముఖ్యమైన ప్రవేశ పాయింట్ల వద్ద ఎల్‌ఈడీ స్క్రీన్లు, భక్తులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా సూచిక బోర్డులు, తిరుచానూరు, తిరుపతి ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

**విద్యుత్ వెలుగుల్లో అమ్మవారి ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవాలి**

బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టే విద్యుత్ అలంకరణలు భక్తులను ఆకట్టుకునేలా, ఆలయ పవిత్రతను ప్రతిబింబించేలా ఉండాలని జేఈవో సూచించారు. ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, మాడ వీధులు, భక్తుల రాకపోకలు జరిగే ప్రాంతాల్లో సంప్రదాయ ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలకు ప్రత్యేక కాన్సెప్ట్ రూపొందించి, అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**భక్తుల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం**

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య, వైద్య శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జేఈవో సూచించారు.

అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సిబ్బంది, మందులు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి**

భక్తుల రద్దీకి అనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో సూచించారు.

ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలు, క్యూ లైన్లు, మాడ వీధులు, ప్రధాన రహదారుల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

**సమన్వయంతో వైభవంగా బ్రహ్మోత్సవాలు**

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందించేలా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జేఈవో తెలిపారు. అమ్మవారి కృపతో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో టీటీడీ సీఈ శ్రీ మనోహరం, డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, డీఎఫ్‌వో శ్రీ డి. ఫణికుమార్ నాయుడు, ఎస్ఈ శ్రీ వేంకటేశ్వర్లు, వీజీవో శ్రీ గిరిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరాన్నజీవుల వార్తలతో ట్యూనా చేపలను దూరం పెట్టొద్దు: ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ



**ఢిల్లీ, సెప్టెంబర్ 24 (ట్రైనెట్ న్యూస్):** ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని చేపల్లో పరాన్నజీవుల సంక్రమణ గుర్తించినట్లు వచ్చిన నివేదికల ఆధారంగా ట్యూనా లేదా మార్కెట్‌లో లభించే ఇతర చేపలను తినడం మానేయాల్సిన అవసరం లేదని కొచ్చిలోని ఐసీఏఆర్--సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ) వినియోగదారులకు సూచించింది.

భారత తీరప్రాంతంలో పరిశీలించిన ట్యూనాతోపాటు ఇతర చేపల్లో హానికరమైన పరాన్నజీవుల సంక్రమణకు సంబంధించిన బాహ్య లక్షణాలు కనిపించలేదని సంస్థ స్పష్టం చేసింది. ఇతర ప్రాంతాల్లో గుర్తించిన అంశాలను భారత జలాల్లో పట్టే చేపలకు వర్తింపజేయడం సరికాదని పేర్కొంది.

బ్రెజిల్ సమీపంలోని అట్లాంటిక్ మహాసముద్రం నుంచి సేకరించిన స్కిప్‌జాక్ ట్యూనా చేపల్లో పరాన్నజీవులు ఉన్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైన నేపథ్యంలో ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ ఈ సూచనలు చేసింది. పర్యావరణ పరిస్థితులతోపాటు కోపిపోడ్స్ వంటి మధ్యస్థ లేదా ద్వితీయ అతిథేయ జీవుల లభ్యతపై ఆధారపడి ఒక్కో చేపలో, ఒక్కో భౌగోళిక ప్రాంతంలో పరాన్నజీవుల ఉనికి, సంఖ్య మారుతాయని వివరించింది.

ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ గ్రిన్సన్ జార్జ్ మాట్లాడుతూ, చేపల జీవశాస్త్ర అధ్యయనాల్లో భాగంగా స్కిప్‌జాక్ ట్యూనాతోపాటు వివిధ రకాల చేపలను సంస్థ శాస్త్రవేత్తలు క్రమం తప్పకుండా పరిశీలిస్తారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో చేపల్లో అసాధారణ లక్షణాలు, పరాన్నజీవుల ఉనికిని పరిశీలిస్తారని చెప్పారు. సంస్థ పరిశీలించిన చేపల్లో హానికరమైన పరాన్నజీవుల సంక్రమణకు సంబంధించిన బాహ్య లక్షణాలు కనిపించలేదన్నారు.

చేపల జాతులు లేదా వాటి జనాభాను వేరు చేసి గుర్తించేందుకు పరాన్నజీవుల ఉనికిలోని తేడాలను ప్రపంచవ్యాప్తంగా సూచికలుగా ఉపయోగిస్తున్నారని సంస్థ వివరించింది. అందువల్ల ఒక ప్రాంతంలోని చేపలపై వెలువడిన అధ్యయన ఫలితాలను మరో ప్రాంతంలో లభించే అదే జాతి చేపలకు నేరుగా వర్తింపజేయలేమని స్పష్టం చేసింది.

ఆహార భద్రతలో భాగంగా చేపలను పట్టుకున్న వెంటనే సరైన పద్ధతిలో పేగులు, ఇతర అంతర్గత అవయవాలను తొలగించడం ముఖ్యమని సూచించింది. శుభ్రపరిచే, ప్రాసెసింగ్ చేసే సమయంలో సాధారణంగా వీటిని తొలగిస్తారని తెలిపింది. చేపలను పూర్తిగా ఉడికించడం వల్ల పరాన్నజీవులు నశించి, వాటితో ముడిపడిన ఆహార భద్రత ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొంది.

కొన్ని దేశాల్లో సాంస్కృతిక ఆహారపు అలవాట్లలో భాగంగా పచ్చి లేదా స్వల్పంగా ఉడికించిన సముద్ర ఆహారాన్ని తీసుకుంటారని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో పరాన్నజీవుల వ్యాప్తి ఎక్కువగా ఉండి, దానిపై సరైన అంచనా లేకపోతే ప్రమాదం అధికంగా ఉండవచ్చని హెచ్చరించింది. భారత్‌లో సాధారణంగా సముద్ర ఆహారాన్ని అధిక ఉష్ణోగ్రత వద్ద పూర్తిగా ఉడికించి తీసుకుంటారని, ఇది అదనపు ఆహార భద్రతను కల్పిస్తుందని వెల్లడించింది.

ఒక నిర్దిష్ట ప్రాంతంలోని చేపల్లో పరాన్నజీవులు కనిపించినట్లు వార్తలు వచ్చినంత మాత్రాన ట్యూనా లేదా మార్కెట్‌లో లభించే ఇతర చేపలను వినియోగదారులు దూరం పెట్టాల్సిన అవసరం లేదని ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ పునరుద్ఘాటించింది. చేపలను సక్రమంగా శుభ్రపరిచి, పూర్తిగా ఉడికించి తీసుకోవాలని సూచించింది. తగిన జాగ్రత్తలు పాటిస్తూ చేపలు, ఇతర సముద్ర ఆహారం నుంచి లభించే పోషక ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంది.

# గణపతి నవరాత్రుల సందర్భంగా ఘనంగా అన్న ప్రసాద వితరణ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్24**

గణపతి నవరాత్రుల సందర్భంగా నాచారం మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, మార్కెట్‌కు వచ్చిన ప్రజలకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ అసోసియేషన్ నిర్వాహకులు లక్ష్మణ్, శ్రీధర్ లు మాట్లాడుతూ గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు, వ్యాపారులు, స్థానికులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఫ్రాన్స్‌లోని టౌలాన్‌కు చేరుకున్న ఐఎన్ఎస్ త్రిశూల్

**24వ 'వరుణ' ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల్లో పాల్గొననున్న భారత యుద్ధనౌక**



**ఢిల్లీ, సెప్టెంబర్ 24 (ట్రైనెట్ న్యూస్):** భారత నౌకాదళం, ఫ్రెంచ్ నౌకాదళం సంయుక్తంగా నిర్వహించనున్న 24వ ద్వైపాక్షిక సముద్ర విన్యాసం 'వరుణ'లో పాల్గొనేందుకు భారత నౌకాదళ యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ సెప్టెంబర్ 22న ఫ్రాన్స్‌లోని టౌలాన్‌కు చేరుకుంది.

'వరుణ' విన్యాసాల్లో భాగంగా నౌకాశ్రయంతోపాటు సముద్రంలోనూ వివిధ వృత్తిపరమైన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పరస్పర యుద్ధనౌకల సందర్శన, కార్యాచరణ సంబంధిత చర్చలు, క్రీడా కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉంటాయి.

ఈ కార్యక్రమాల ద్వారా రెండు దేశాల నౌకాదళాలు తమ అనుభవాలు, అత్యుత్తమ కార్యాచరణ పద్ధతులను పరస్పరం పంచుకోనున్నాయి. ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడంతోపాటు పరస్పర అవగాహనను మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ విన్యాసాలు అవకాశం కల్పించనున్నాయి.

భారత్, ఫ్రాన్స్ మధ్య బలమైన, సుదీర్ఘ సముద్ర భాగస్వామ్యానికి ఐఎన్ఎస్ త్రిశూల్ పర్యటన నిదర్శనంగా నిలుస్తోంది. రెండు దేశాల మధ్య విస్తరిస్తున్న సముద్ర సహకారంతోపాటు బలోపేతమవుతున్న ద్వైపాక్షిక సంబంధాలను ఈ పర్యటన ప్రతిబింబిస్తోంది.

# రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ ముహమ్మద్' అవార్డు ప్రదానం

**●బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026కు సీఎం ఎంపిక**
**●కేరళ నిలంబూరులో అవార్డు ప్రదానోత్సవం**
**●రైతు, బీసీ, ప్రజా సంక్షేమ పాలనకు గుర్తింపు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**



ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్ - 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది.

తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు.

అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్, ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది.

ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు

అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రదానం చేస్తారు. పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్, ఆర్యదాన్ ముహమ్మద్

స్మారక ఉపన్యాసం చేస్తారు.

ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని వివిధ మంత్రివర్గాల్లో నాలుగు సార్లు

వివిధ శాఖలకు మంత్రిగా సేవలు అందించారు. రాజనీతిజ్ఞుడైన ఆర్యదాన్ ముహమ్మద్ దూరదృష్టి గల నేతగా, అద్భుతమైన పార్లమెంటేరియన్ గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా కేరళ ప్రజల మదిలో నిలిచిపోయారు. నిజాయితీ, లౌకిక విలువలు, ప్రజా సంక్షేమ పాలనకు మారుపేరుగా ఆర్యదాన్ ముహమ్మద్ గుర్తింపుపొందారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
12
శుక్రవారం సెప్టెంబర్ 25,2026
www.trinetnews.com

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ వినాయకుడి శోభాయాత్ర





**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులు, యువత ఉత్సాహంతో శోభాయాత్రలో పాల్గొనడంతో పేరూరు రోడ్డు సందడిగా మారింది.

శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అధ్యక్షులు బచ్చు సతీష్ ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఇంతటి అద్భుతమైన వేడుకలను నిర్వహించడం పట్ల యూత్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. విగ్రహ దాత గంధం శ్రీకాంత్ కూడా శోభాయాత్ర ఇంత వైభవంగా జరగడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

**లక్కీడ్రాలో ఎలక్ట్రిక్ బైక్**

శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో అనుముల గ్రామానికి చెందిన నల్లగంతుల హర్షిత ఎలక్ట్రిక్ బైక్‌ను గెలుచుకున్నారు. తన కుమార్తె పుట్టినరోజుకు ఒక రోజు ముందు ఈ బహుమతి రావడం ఎంతో ఆనందంగా ఉందని, దీనిని దైవ వరంగా భావిస్తున్నామని హర్షిత కుటుంబ సభ్యులు తెలిపారు.

**18,500 రూపాయలకు గణపతి లడ్డూ**

వినాయకుడి లడ్డూ వేలం పాటలో పోలిశెట్టి యాదయ్య 18,500 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులు ఆయనను అభినందించారు.

కార్యక్రమంలో యూత్ సభ్యులు బచ్చు వెంకన్న, చిట్టిప్రోలు రంజిత్, సముద్రాల అరవింద్, బచ్చు వేణు, చిత్తనూరి పవన్ కుమార్, పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణ, తేలపోలు ఉదయ్ కుమార్, నోముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన 86వ సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 86వ సినీ సంగీత విభావరి గురువారం ఘనంగా ముగిసింది. ప్రముఖ గాయకుడు, పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకుని 'ఈ మెడ చుట్టూ గులాబీలురా... ఈ సిగపాయల మందారాలురా...' పేరుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పలువురు గాయనీ గాయకులు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన సుమధుర సినీ గీతాలను వినిపించి ప్రేక్షకులను అలరించారు. ఆయన గాన ప్రతిభను, తెలుగు సినీ సంగీతానికి అందించిన విశిష్ట సేవలను వక్తలు స్మరించుకున్నారు.




సంస్థ అధ్యక్షురాలు, గాయని మల్లెల వసంధర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళా, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు. ఆహూతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఆద్యంతం సంగీత ప్రియులను ఆకట్టుకున్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సార్వత్రిక ఆరోగ్య సంరక్షణలో భారత్ పురోగతి

- **యూఎన్‌జీఏ-81 వేదికగా హెపటైటిస్ నిర్మూలన, సికిల్ సెల్ చికిత్సలో చేపట్టిన చర్యల వివరణ**
- **ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఏబీ--పీఎంజేఏవై, ఈ--సంజీవని సేవలను ప్రపంచానికి పరిచయం చేసిన భారత్**
- **1.8 లక్షలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 90 కోట్లకు పైగా ప్రత్యేక ఆరోగ్య గుర్తింపు సంఖ్యలు, 49.7 కోట్లకు పైగా టెలీ కన్సల్టేషన్లతో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దిశగా భారత్ ముందడుగు: కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి**

2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన దిశగా భారత్ సాధించిన పురోగతిని వివరించిన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ

యూఎన్‌జీఏ–81లో 'వన్‌ఎస్‌సీడీ' ప్రారంభానికి ప్రపంచ భాగస్వాములతో చేతులు కలిపిన భారత్

సికిల్ సెల్ వ్యాధిపై సమగ్ర కార్యాచరణ, 2047 నాటికి నిర్మూలన లక్ష్యాన్ని వివరించిన భారత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:

అందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటు ధరల్లో చేరువ చేయాలనే తన నిబద్ధతను భారత్ మరోసారి స్పష్టం చేసింది. ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంతోపాటు ప్రాధాన్య ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు చేపడుతున్న చర్యలను ప్రపంచ దేశాలతో పంచుకుంది. న్యూయార్క్‌లో జరిగిన 81వ ఐక్యరాజ్యసమితి సాధారణ సభ (యూఎన్‌జీఏ–81) సందర్భంగా నిర్వహించిన రెండు కీలక అంతర్జాతీయ ఆరోగ్య సమావేశాల్లో భారత్ తన అనుభవాలను వివరించింది.




సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ, ప్రపంచ ఆరోగ్య మిత్రదేశాల బృందం నిర్వహించిన ఏడో వార్షిక మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ పాల్గొన్నారు. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవల నుంచి ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల వరకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భారత్ చేపడుతున్న చర్యలను ఆమె వివరించారు. వైద్య ఖర్చుల కారణంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా 1.8 లక్షలకు పైగా ఏర్పాటు చేసిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల' ద్వారా విస్తృత స్థాయి వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా పునరుత్పత్తి, మాతా--శిశు ఆరోగ్య సేవలు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ--నిర్వహణ, మానసిక ఆరోగ్యం, వృద్ధుల సంరక్షణ, ఉపశమన చికిత్సలతోపాటు వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, చికిత్స సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు నిరంతరం ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ నిధులతో అమలవుతున్న ఆరోగ్య భరోసా పథకం 'ఆయుష్మాన్ భారత్--ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన' (ఏబీ--పీఎంజేఏవై) ద్వారా సమాజంలోని బలహీన, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక రక్షణను బలోపేతం చేస్తున్నట్లు శ్రీవాస్తవ తెలిపారు. రోగులపై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో 'ఉచిత మందులు, రోగ నిర్ధారణ సేవల కార్యక్రమం', 'ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం' కీలకంగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమాలు అత్యవసర వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.

సమన్వయంతో కూడిన నిరంతర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ప్రాధాన్యాన్ని ఆమె వివరించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా అందించే సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవలతో అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన రోగులను ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించే పటిష్ఠమైన రిఫరల్ వ్యవస్థ కూడా దీనికి తోడ్పడుతోందన్నారు.

వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, చికిత్స సేవలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు అవసరమైన సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందేలా చూడటమే భారత్ అనుసరిస్తున్న సమగ్ర ఆరోగ్య విధానం ప్రధాన లక్ష్యమని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

**దానం పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీం కోర్టు**




**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**

భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ నుంచి భారత జాతీయ కాంగ్రెస్‌లోకి ఫిరాయించినందుకు, రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద తనను తెలంగాణ శాసనసభ నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం, హైకోర్టు తీర్పు చట్టాన్ని సరిగ్గా వ్యాఖ్యానించడంపై ఆధారపడి ఉందని, ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. ఈ విషయం విచారణకు వచ్చిన వెంటనే, 2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి, 2024 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ బాగ్చి తేలికపాటి ధోరణిలో వ్యాఖ్యానించారు, "మీకు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉండేది, ఎంపీగా షేర్ మార్కెట్ కోసం ప్రయత్నించారు, ఇప్పుడు ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్‌నే పోగొట్టుకున్నారు." పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి, ఒక సభ్యుడు పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్న చర్యను మన్నించడానికి పదవ షెడ్యూల్‌లో ఒక నిబంధన ఉందని సమర్పించారు. "ఘర్ వాపసీ" అని జస్టిస్ బాగ్చి మళ్ళీ తేలికపాటి ధోరణిలో వ్యాఖ్యానించారు. రోహత్గి, పదవ షెడ్యూల్‌లోని పేరా 2(1)(బి)ని ప్రస్తావిస్తూ, సభ్యుని చర్యను పార్టీ మన్నించడానికి ఒక నిబంధన ఉందని సమర్పించారు. అయితే, ఈ నిబంధన విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడానికి సంబంధించిన పేరా 2(1)(బి)కి మాత్రమే వర్తిస్తుందని, పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడానికి సంబంధించిన పేరా 2(1)(ఎ)కి వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. "మీ కేసు 'ఆయా రామ్, గయా రామ్, ఫిర్ ఆయ రామ్" అని జస్టిస్ బాగ్చీ ఉల్లాసంగా ప్రశ్నించారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు నిల్

- **ఫిర్యాదులు వెల్లువెత్తినా**
- **స్పందన కరువు**
- **40 వేలకు చేరిన అక్రమ నిర్మాణాలు**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ అధికారుల వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. కొద్దిరోజుల క్రితం గచ్చిబౌలి అంజయ్యనగర్లో ఏడు అంతస్తుల భవనం కుప్పకూలి ఇద్దరు మృతి చెందిన ఘటనతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపు తున్నారు. అనుమతులు ఉల్లంఘించిన భవనాలకు 24 గంటల నోటీసులు ఇచ్చి మరీ కూల్చివేతలు చేప డుతున్నారు. అయితే, అతిపెద్ద కార్పొరేషన్ అయిన జీహెచ్‌ఎంసీ మాత్రం తగినంత యంత్రాంగం, సిబ్బంది ఉన్నప్పటికీ ఎలాంటి ఎన్ఫోర్స్మెంట్ చర్యలు చేపట్టకపోవడంపై నగరవాసుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది.




జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి'కి వస్తున్న వినతుల్లో సగానికి పైగా అక్రమ నిర్మాణాలపైనే ఉంటున్నాయి. ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారులు స్పందిస్తూ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) వంటి ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నామని సాకులు చెబు తున్నారు. అయితే, తక్కువ మంది సిబ్బంది ఉన్న సీఎంసీ, ఎంఎంసీ అధికారులు ఎన్ని కల విధులు నిర్వహిస్తూనే ప్రతి శనివారం ఫుట్పాత్ ఆక్రమణలు, రోడ్లు, నాలాల కబ్జా లను క్రమం తప్పకుండా తొలగిస్తుండటం గమనార్హం. గతంలో ప్రమాదాలు జరిగిన సందర్భంలో కోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం జీహెచ్‌ఎంసీ పరిధిలో 30 వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తెలపగా, ప్రస్తుతం ఆ సంఖ్య దాదాపు 40 వేలకు చేరినట్లు సమాచారం. ప్రతీ వారం ఫుట్పాత్ ఆక్ర మణల తొలగింపు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, జీహెచ్‌ఎంసీలో కొద్ది నెలలుగా ఆ ప్రక్రియ పూర్తిగా నిలిచిపో యింది. తోటి కార్పొరేషన్లు కఠిన చర్యలతో ముందడుగు వేస్తుంటే, ఫిర్యాదులు కుప్పలు గా వస్తున్నా జీహెచ్‌ఎంసీ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

## ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహా సమీక్ష

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**



ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని హెల్త్ ఫెసిలిటీస్‌లో ఫైర్ సేఫ్టీ ఆడిట్‌పై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలు, లోపాల గుర్తింపు, సరిదిద్దే చర్యలపై చర్చించారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫైర్ సేఫ్టీ ఆడిటింగ్ కూడా రెగ్యులర్‌గా చేపిస్తున్నామని మంత్రికి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటికే నిర్వహించిన ఫైర్ ఆడిట్లలో గుర్తించిన అంశాలు, తీసుకున్న చర్యలపై మంత్రి సమీక్షించారు. ఫైర్ సేఫ్టీ లోపాలు ఉన్న చోట తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, హెల్త్, ఎనర్జీ, ఆర్ అండ్ బీ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి చేయాలి

**-సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24 :**

దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

గురువారం విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు.

యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడంపై అధికారులను సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రశ్నించారు.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి జీ 9 బొగ్గు అవసరమని అధికారులు తెలిపారు. సింగరేణి లో జీ 9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ సింగరేణి నుంచి జీ 9 బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని అధికారులు చెప్పుకొచ్చారు.

జీ 9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో ఎలా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు ప్రశ్నించారు. పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, దూరంగా ఎందుకు యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మించారని, దానికి బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై పడే అదనపు భారం ఎంత అని సీఎం, డిప్యూటీ సీఎం లు అధికారులని ప్రశ్నించారు. నాడు రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్ పై కాకుండా దూరంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని అధికారులు తెలిపారు. యాదాద్రికి బొగ్గు సరఫరాతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు వివరించారు. సింగరేణి నుంచి జీ 9 బొగ్గు కు ఉన్న అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం లు ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని అధికారులు



తేల్చి చెప్పారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136